


తమది రైతు ప్రభుత్వమని సీఎం జగన్ అన్ని సభల్లోనూ ఊదరగొడుతుంటాడు. రైతులకు ఎంతో చేస్తున్నామంటూ ప్రకటనలు గుప్పిస్తుంటాడు. క్షేత్రస్థాయిలో లబ్ధి చేకూరుస్తున్నది మాత్రం గోరంతే. జలకళ పథకం వర్తింపే ఇందుకు నిదర్శనం. జిల్లాలో లక్షల మంది రైతులున్నాయి. పథకం మాత్రం రెండు వేల మందికి కూడా వర్తింపజేయలేదు. అందులోనూ కొందరికి బోరు వేస్తే పైపులు ఇవ్వలేదు. ఇంకొందరికి మోటార్లు సరఫరా చేయలేదు. మరికొందరికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. దీంతో వంద మందికి పూర్తిస్థాయిలో పథకం వర్తింపజేయలేదని తెలుస్తోంది. దీనిని బట్టి రైతులపై ప్రభుత్వానికి ఏపాటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోంది.

- పుట్టపర్తి



ఉచిత బోరు ఉత్తమాటే!

జిల్లాలో లక్షల్లో అన్నదాతలు

- కొద్దిమందికే జలకళ పథకం వర్తింపు
- వందల మందికీ పూర్తిస్థాయిలో చేకూరని లబ్ధి
- రైతు ప్రభుత్వంలో రైతుకే అన్యాయం



లక్షల్లో రైతులు

రైతులకు ఉచితంగా బోర్లు వేయించి మోటార్లు ఏర్పాటుచేసి పొలంలో నీరు పారిస్తామంటూ సీఎం జగన్ గొప్పలు చెప్పాడు. వైఎస్ఆర్ జలకళ పేరిట రైతుల పొలాల్లో బోర్లు వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకు దరఖాస్తులు ఆహ్వానించారు. వేలాది మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. చాలామంది రైతులకు మంజూరు కాలేదు. కొంతమందికే మంజూరు కావడంతో మాటల ప్రభుత్వం అంటూ మిన్నకుండిపోయారు. జిల్లాలో దాదాపు 11 లక్షలమంది రైతులు ఉన్నారు. చిన్న, సన్నకారు రైతులు 6 లక్షలమందికిపైగా ఉన్నారు. జలకళ పథకానికి 2.5 నుంచి 10 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులు అర్హులని ప్రభుత్వం ప్రకటించింది. చాలామంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో కొత్తమెలిక పెట్టారు. రైతు పొలం అంతా ఒకేచోట ఉండాలన్న నిబంధన తెచ్చారు. ఇదేం నిబంధన అంటూ రైతులు విస్మయం వ్యక్తం చేశారు.

కాంట్రాక్టర్లు ససేమిరా..

జలకళ పథకం కింద బోర్లు వేసేందుకు కాంట్రాక్టర్లు ససేమిరా అన్నారు. తొలుత కొందరు కాంట్రాక్టర్లు టెండర్లు దక్కించుకున్నారు. ప్రభుత్వం చెల్లించే ధర గిట్టుబాటు కాకపోవడంతో వారు ముందుకురాలేదు. దీంతో చేసేది లేక మళ్లీ టెండర్లు పిలిచారు. ఈసారి టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్లు బిల్లుల భయంతో బోర్లు వేసేందుకు విముఖత చూపారు. వైసీపీ పాలనలో బిల్లుల భయం వారిని వెంటాడింది. వేసిన బోర్లకు బిల్లులు అందక దూరంగా ఉండిపోయారు. వెరసి పథకం అటకెక్కింది.

జలకళ వర్తింపు ఇలా..

జిల్లాలో మొత్తం రైతులు	11 లక్షలు
చిన్న, సన్నకారు రైతుల	6 లక్షలు
దరఖాస్తు చేసుకున్నవారు	26,521 మంది
మంజూరు	1830
వేసిన బోర్లు	1592
మంజూరైన మోటార్లు	452
అందజేసినవి	223


రీటెండర్లతో ఆలస్యం

మొదట టెండర్లు వేసిన కాంట్రాక్టర్లు ధర గిట్టుబాటు కాలేదని ముందుకు రాలేదు. దీంతో మళ్లీ టెండర్లు పిలిచాం. బిల్లులు ఆలస్యం కావడంతో టెండరుదారులు ముందుకురాలేదు.

- సుధాకర్‌రెడ్డి, ఏపీడీ

1830 మాత్రమే మంజూరు

జిల్లావ్యాప్తంగా ఉచిత బోరు కోసం 26,521 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. 1830 మాత్రం మంజూరయ్యాయి. లక్షల్లో రైతులకు ఉచిత బోర్లు అంటూ గొప్పలు చెప్పిన పాలకులు.. వేల మందికే మంజూరు చేశారు. వారికైనా పూర్తిస్థాయిలో బోర్లు వేశారా అంటే అదీ లేదు. 1592 మంది రైతులకు మాత్రమే బోర్లు వేశారు. మిగిలిన వారికి మొండి చేయి చూపారు. బోర్లు వేసిన వారందరికీ ఉచితంగా మోటారు, కేబుల్ వైరు, పైపులు, స్టార్టర్ ఇచ్చి బోరుబిగించి పైకి నీరు కొట్టిస్తామని ప్రభుత్వం పేర్కొంది. 452 మంది రైతులకు మోటార్లు మంజూరు కాగా.. 223 మందికి మాత్రమే అందజేశారు. ఆర్థికస్థోమత లేని రైతులకు బోరుబావిలో గంగ ఉన్నా పైకిమాత్రం రానంటోంది. వైసీపీ ఐదేళ్ల పాలనలో వందల మందికే పూర్తిస్థాయిలో జలకళ ద్వారా లబ్ధి చేకూరింది. దీంతో చాలామంది రైతుల్లో అసంతృప్తి నెలకొంది.



మద్దతిచ్చేదే లే..!

- ఎమ్మెల్యే దుద్దుకుంటకు తేల్చిచెప్పిన ఇంద్రజిత్ రెడ్డి
- పాముదుర్తిలో శ్రీధర్‌రెడ్డికి చేదు అనుభవం
- గ్రామానికి ఏం చేశావంటూ గ్రామస్థుల నిలదీత



బుక్కపట్నం, ఏప్రిల్ 4: పుట్టపర్తి వైసీపీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి అసమ్మతి తప్పట్లేదు. ఎన్నికల్లో మద్దతిచ్చే ప్రసక్తే లేదని ఎమ్మెల్యేకి వైసీపీ అసమ్మతి నేత, మాజీ ఎమ్మెల్యే పాముదుర్తి రవీంద్రారెడ్డి కుమారుడు ఇంద్రజిత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇంద్రజిత్ రెడ్డి స్వగ్రామమైన మండలంలోని పాముదుర్తికి చెందిన 300 వైసీపీ కార్యకర్తలు, మద్దతుదారుల కుటుంబాలు మూడు రోజుల క్రితం మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. దీంతో కలవరపడిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి.. ఎంపీ అభ్యర్థి శాంతను వెంటబెట్టుకుని గురువారం పాముదుర్తి గ్రామానికెళ్లాడు. అక్కడ ఇంద్రజిత్‌రెడ్డిని కలిసి, ఎన్నికల్లో మద్దతివ్వాలని కోరారు. ఇందుకు ఇంద్రజిత్‌రెడ్డి ససేమిరా అన్నారు. మద్దతిచ్చేదే లేదని తేల్చిచెప్పారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలని స్పష్టం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని గ్రామస్థులు, ఇంద్రజిత్ అభిమానులు నిలదీశారు. గ్రామాభివృద్ధి కోసం ఐదేళ్లలో ఏం చేశావంటూ ప్రశ్నించారు. 'గ్రామంలో ఒక్క అభివృద్ధి పనైనా చేశావా? నీకు ఓటు వేసే ప్రసక్తే లేదం'టూ వాదనకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుండడంతో ఇంద్రజిత్ రెడ్డి జోక్యం చేసుకుని, ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థిని అక్కడి నుంచి పంపించేశారు.



జగనన్నా... చేయూత ఏదన్నా?

- ఫిబ్రవరిలోనే బటన్ నొక్కిన సీఎం
- రెండు నెలలవుతున్నా జమకాని లబ్ధి

- పండుగ వస్తున్నా.. అందని సొమ్ము
- ఇదిగో.. అదిగో.. అంటూ మభ్యపెడుతున్న వైనం
- ఇంకెప్పుడిస్తారంటూ మండిపడుతున్న లబ్ధిదారులు

హిందూపురం అర్బన్: చేయూత మాటున అక్కచెల్లెమ్మలకు వైసీపీ ప్రభుత్వం ఎదురుచూపులు మిగులుస్తోంది. ఈఏడాది ఫిబ్రవరి 7వ తేదీనే సీఎం జగన్ బటన్ నొక్కి చేయూత నాలుగో విడత సొమ్ము లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తున్నట్లు ప్రకటించాడు. రెండు నెలలవుతున్నా నేటికీ సొమ్ము జమ కాలేదు. దీంతో మహిళలకు ఎదురుచూపులు తప్పలేదు.



ఉగాది, రంజాన్ పండుగలు దగ్గర పడుతున్నాయి. ఇప్పుడు కూడా సొమ్ము జమ కావట్లేదు. ఇంకెప్పుడు జమ చేస్తారని మహిళలు మండిపడుతున్నారు. సీఎం జగన్ బటన్ నొక్కుడు ఉత్తిదేనంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు మాత్రం అదిగో.. ఇదిగో.. సొమ్ము పడుతుందంటూ మభ్యపెడుతున్నారు.

ఉత్తుత్తి నొక్కుళ్లు ఎందుకు?

చేయూత పథకం కింద 45 నుంచి 60 ఏళ్ల వయసు బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ మహిళలకు ఏటా రూ.18750 అందించనున్నట్లు వైసీపీ ప్రభుత్వం ప్రకటించింది. నాలుగు విడతల్లో అందిస్తామని పాలకులు ప్రకటించారు. జిల్లాలో మొత్తంగా 1.22 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారు. వారికి రూ.1.80 కోట్లు సొమ్ము జమ కావాల్సి ఉంది. ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి ఈ ఏడాది ఫిబ్రవరి 7వ తేదీనే చేయూత నాలుగో విడత సొమ్మును సీఎం జగన్ బటన్ నొక్కి విడుదల చేశారు. రెండు నెలలవుతున్నా నేటికీ లబ్ధిదారుల ఖాతాలకు జమ కాలేదు. ఆరోజు నుంచి మహిళలు తమ ఖాతాల్లో డబ్బు ఎప్పుడు జమవుతుందోనని ఎదురు చూస్తున్నారు. ఫోన్‌కు ఏ మెసేజ్ వచ్చినా బ్యాంకుకు డబ్బు జమైందేమోనని ఆశగా చూస్తున్నారు. ఆ మెసేజ్ బ్యాంకు నుంచి కాదని తెలుసుకుని ఉసూరుమంటున్నారు. త్వరలో ఉగాది, రంజాన్ పండుగలు వస్తున్నాయి. చేయూత సొమ్ము అందుతుందని లబ్ధిదారులు ఎంతో ఆశ పెట్టుకున్నారు. నేటికీ చేయూత డబ్బు మాత్రం అందలేదు. చేయూత వస్తుందని చాలామంది మహిళలు అప్పులు కూడా చేశారు. చేయూత సొమ్ము అందకపోవడంతో అప్పులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. కూలినాలి చేయగా వచ్చిన డబ్బు అప్పులకి చెల్లిస్తూ మర్యాద నిలుపుకుంటున్నారు. పిల్లలకు పండుగకు దుస్తులు కూడా కొనలేని పరిస్థితి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం నాలుగో విడత చేయూత ఇవ్వమని చెప్పి ఉండుంటే అప్పులు చేసే వారం కాదని అంటున్నారు. కూలి చేయగా వచ్చే డబ్బుతో ఉగాది, రంజాన్ పండుగలను సంతోషంగా చేసుకునేవారమని పేర్కొంటున్నారు. ఇప్పుడు ఆ సంతోషం కూడా లేకుండా చేశారని బోరు మంటున్నారు. బటన్ నొక్కి రెండు నెలలు గడుస్తున్నా ఇంకా చేయూత పడలేదు. అధికార పార్టీ వర్గీయులు మాత్రం ఈరోజు, రేపు వస్తుందనీ, పండుగకు తప్పకుండా అందుతుందని మభ్యపెట్టే మాటలు చెబుతున్నారు. లబ్ధిదారులు మాత్రం ఇక చేయూత రాదని నిర్ణయానికి వస్తున్నారు. బటన్ నొక్కి రెండు నెలలవుతున్నా డబ్బు జమ చేయకపోవడంపై మండిపడుతున్నారు. డబ్బు జమ చేయనపుడు ఉత్తుత్తి బటన్ నొక్కుళ్లు ఎందుకంటూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.

త్వరలోనే జమవుతుంది: నరసయ్య, పీడీ, డీఆర్‌డీఏ

జిల్లాలో 1.22 లక్షల మంది చేయూత లబ్ధిదారులున్నారు. వారికి ఆయా కార్పొరేషన్ల ద్వారా త్వరలోనే సొమ్ము జమవుతుంది.

- కొత్త జిల్లాలో కనిపించని అభివృద్ధి
- పైసా నిధులివ్వని సర్కారు
- పరాయి పంచనే పాలన..
- సొంత కార్యాలయాలూ లేని దుస్థితి
- జిల్లా కేంద్రానికి రవాణా అనుసంధానమేదీ?
- ఒకే డీఆర్సీ సమావేశం
- ప్రగతి సమీక్షలతో సరి..





2 ఏళ్లు.. అవే వెతలు..!

మార్పు ఏదీ?

జిల్లా ఏర్పాటు చేశారుకానీ, పరిపాలనకు అవసరమైన నిధులను ఇవ్వలేదు. కొత్త జిల్లా ఏర్పాటు సందర్భంగా కేటాయించిన నిధులతోనే సరిపెట్టారు. సాధారణంగా ఇచ్చే నిధులు తప్ప.. ప్రత్యేకంగా ప్రభుత్వం పైసాకూడా ఇవ్వలేదు. దీంతో చాలా కార్యాలయాల్లో కనీసం వైట్‌పేపర్లు కొనడానికి కూడా నిధుల్లక సొంతంగా డబ్బు పెట్టుకోవాల్సి వస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అసలే ఉమ్మడి జిల్లా నుంచి వర్క్ ఆర్డర్‌పై పంపించి, ఆతర్వాత నిధులివ్వకపోతే పరిపాలన ఎలా సాగుతుందన్న వాదనలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా కేంద్రంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం పైసా కూడా నిధులివ్వలేదు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ బిల్లులు చెల్లించలేని పరిస్థితి. బాకాయిలపై విద్యుత్ శాఖ నోటీసులు కూడా ఇస్తోంది. జిల్లా కేంద్రానికి ఆర్టీసీ అదనపు బస్సులతోపాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి అనుసంధానంగా సర్వీసులు నడపలేదు. జిల్లా కేంద్రంలో విద్య, వైద్య సంస్థల ఏర్పాటులో ప్రభుత్వం ఏమాత్రం చొరవచూపలేదు. నేటి ఉమ్మడి జిల్లాతోపాటు పొరుగు రాష్ట్రానికి పరుగులు పెట్టాల్సి వస్తోంది. చివరకు ఎన్నికల సామగ్రి నిల్వ, కౌంటింగ్ కేంద్రాలకు భవనాలు లేక హిందూపురం, ధర్మవరం, లేపాక్షి, గోరంట్ల ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సి వచ్చింది. జిల్లా కేంద్రం పుట్టపర్తికి ఇతర ప్రాంతాల అనుసంధానంతో రూపురేఖలు మారుతాయని భావించిన ప్రజలకు నిరాశే మిగిలింది.

పుట్టపర్తి, ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): సరిగ్గా రెండేళ్ల క్రితం శ్రీసత్యసాయి జిల్లా పురుడు పోసుకుంది. జిల్లాల పునర్విభజనకు వైసీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఉమ్మడి జిల్లాలో 32 మండలాలతో సైసర్గిక స్వరూపంతో శ్రీసత్యసాయి పేరుతో పుట్టపర్తి కేంద్రంగా జిల్లా ఏర్పడింది. జిల్లా కేంద్రంగా ఏర్పాటై రెండేళ్లయినా పరాయి పంచనే పాలన సాగుతోంది. ప్రభుత్వం చేపట్టే



కలెక్టరేట్

ప్రగతి సమీక్షలతోనే జిల్లా అధికార యంత్రాంగం రెండేళ్లు గడిపేసింది. జిల్లా కార్యాలయాలకు పక్కా భవనాలు కూడా లేవు. మౌలిక వసతులు మృగ్యమయ్యాయి. నిధులివ్వకపోగా పరిపాలన అస్తవ్యస్తంగా తయారైంది. ఇంకా ఉమ్మడి జిల్లా అనంత చేతిలోనే పాలన పగ్గాలు పెట్టి కొనసాగే పరిస్థితి నెలకొంది. 2022 ఏప్రిల్ 4న పుట్టపర్తి కేంద్రంగా శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటైంది. రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాల్లో అట్టహాసంగా పరిపాలన ప్రారంభించింది. కొత్త జిల్లా ఏర్పాటు చేసి రెండేళ్లు గడిచినా జిల్లా కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు మినహా జిల్లా ఆఫీసుల్లో కనీస వసతులు లేక అధికారులు అయిష్టంగా పనిచేయాల్సివస్తోంది. స్పందన కార్యక్రమంతో ప్రతి సోమవారం కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాల వద్ద అధికార గణం హడావుడితోపాటు ప్రజల రాకతో సందడి కనిపిస్తోంది. మిగిలిన జిల్లా శాఖల వద్ద అధికారులు, ఒకరిద్దరు సిబ్బంది మాత్రమే కనిపిస్తున్నారు. రెండేళ్లలో ఒక్కసారి మాత్రమే డీఆర్సీ సమావేశం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోలేదు. జిల్లా పరిషత్తు పాలన ఉమ్మడి జిల్లా నుంచి సాగుతుండడంతో పల్లెల్లో ప్రగతి పడకేసింది. ప్రభుత్వ కార్యాలయాలతోపాటు అధికార, సిబ్బందికి వసతుల కల్పనలో జగన్ సర్కారు పూర్తిగా విఫలమైందన్న వాదన వినిపిస్తోంది. దీంతో రెండేళ్ల పాలనపై పట్టు సాధించలేకపోతున్నారు.

పరాయి పంచనే...

జిల్లా కార్యాలయాలకు పక్కాభవనాలు లేక పరాయి పంచనే పాలన సాగిస్తోంది. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సమకూర్చిన భవనాల్లోనే 90శాతం ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగుతున్నాయి. జిల్లా కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు మినహా జిల్లా ప్రభుత్వ కార్యాలయాల్లో కనీస వసతులు కరువయ్యాయి. ఇరుకు గదుల్లో జిల్లా కార్యాలయాలు నిర్వహిస్తున్నారు. చాలీచాలని వసతులతో అధికారులు, సిబ్బంది ఉమ్మడి జిల్లా నుంచే రాకపోకలు సాగిస్తున్నారు. వచ్చామా.. వెళ్లామా అన్న చందంగా పరిస్థితి తయారైంది. జిల్లా కేంద్రం పుట్టపర్తితోపాటు ఎనుమలపల్లి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కొత్తచెరువు, బుక్కపట్నం, మామిళ్లకుంట ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యాలయాల్లో అధికారులకే కూర్చునేందుకు కుర్చీలు లేవు. ఒకరు కూర్చుంటే మరొకరు నిలుచునే పరిస్థితి నెలకొంది. బాత్ రూమ్‌లు సరిగాలేక చిన్నగదుల్లోనే సర్దుకోవాల్సి వస్తోంది. జిల్లాస్థాయి అధికారులను కలవాలన్నా నిల్చునే మాట్లాడాల్సివస్తోంది. దీనజనోద్ధరణ భవన సముదాయంలోని కార్యాలయాల్లో వంద మందికి పైగా పనిచేస్తున్నారు. అక్కడ కనీస సౌకర్యాలతోపాటు తాగేందుకు నీరు, కాఫీ, టీ, సేవించాలన్నా, ఆకలేస్తే భోజనం, టిఫిన్ చేద్దామన్నా దొరకని పరిస్థితి నెలకొంది. కనీసం గుక్కెడు నీరు కావాలన్నా పుట్టపర్తికి వెళ్లి రావాల్సిందే. కొన్ని శాఖలు తమకు కేటాయించిన కార్యాలయాలు గోడకు పెద్ద బోర్డులు పెట్టి వదిలేశారు. ఆయా శాఖల్లో ఉన్నతాధికారులను నియమించలేదు. హడావుడిగా ద్వితీయ శ్రేణి అధికారులు, అరకొర సిబ్బందితో ఏర్పాటు చేసింది. ప్రభుత్వ కార్యాలయాలకు పక్కాభవనాలు ఏర్పాటు చేయక అధికారులు, సిబ్బందికి వసతుల కల్పనలో జగన్ సర్కారు పూర్తిగా విఫలమవడంతో రెండేళ్లయినా పాలనపై పట్టు సాధించలేకపోతున్నారు.



జిల్లా ప్రభుత్వ కార్యాలయాలివే..

ఇంటిగ్రేటెడ్ భవన సముదాయం ఏదీ?

జిల్లాగా ఏర్పడి రెండేళ్లు గడిచినా పక్కా భవనాల నిర్మాణం కొలిక్కి రాలేదు. కొత్త జిల్లాకేంద్రంలో ఇంటిగ్రేటెడ్ భవన సమదాయ నిర్మాణం చేపట్టి, జిల్లా కార్యాలయాలన్నీ ఒకేచోట ఏర్పాటు చేస్తామనీ, అనువైన భూములు సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. కప్పలబండ రెవెన్యూ పొలం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వద్ద రెవెన్యూ అధికార యంత్రాంగం స్థలాన్ని అన్వేషించారు. కొన్ని భూములను గుర్తించి, ప్రభుత్వానికి నివేదిక పంపించారు. ఇలా.. రెండేళ్లయినా ఉచిత, అద్దె భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు నిర్వహించాల్సి వస్తోంది. జిల్లా కేంద్రం అభివృద్ధికి పైసా నిధుల్వికపోవడంతో అభివృద్ధి ఊసేలేకుండా పోయింది.

రెక్కీ నిజమే..

జంట నగరవాసుల మకాం.. వారికి ఆశ్రయం కల్పించింది ఓ వైసీపీ నాయకుడు

హిందూపురం, ఏప్రిల్ 4: వారం రోజులపాటు హిందూపురంలో మరణాయుధాలు పెట్టుకొని వాహనంలో రెక్కీ నిర్వహించింది నిజమేనంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. హైదరాబాద్‌కు చెందిన వారుగా అనుమానిస్తున్న వ్యక్తులు పదిరోజుల క్రితం హిందూపురానికి వచ్చారు. వారు ఢిల్లీ రిజిస్ట్రేషన్ ఉన్న వాహనం పెట్టుకుని, అందులో మరణాయుధాలతో చేరుకున్నారు. వారికి ఓ వైసీపీ నాయకుడు ఆశ్రయం ఇచ్చినట్లు సమాచారం. ఇటీవల వేరే జిల్లాలకు చెందిన పోలీసులకు పట్టుబడి అక్కడి స్టేషన్‌కి తరలిస్తుండగా వైసీపీ ముఖ్యనేత నుంచి ఫోన్ చేయించినట్లు తెలిసింది. మార్గమధ్యలోనే పోలీసుల కళ్లుగప్పి తప్పించుకున్న ఓ వైసీపీ నాయకుడు హైదరాబాద్ నుంచి వచ్చిన వారికి షెల్టర్ ఇచ్చినట్లు పోలీసుల ప్రాథమిక సమాచారం. వారిని ఎవరు పిలిపించారు? ఎందుకు వచ్చారు? ఏమి చేయడానికి పిలిపించారు? ఎన్నికల సమయంలో మరణాయుధాలతో వారం రోజులపాటు పురంలో రెక్కీ నిర్వహిస్తే పోలీసులు పట్టులేకపోవడానికి కారణాలేమిటి? వీరి వెనకాల ఎవరైనా అదృశ్య శక్తులు ఉన్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఎందుకొచ్చారు?

మరణాయుధాలతో ఢిల్లీ రిజిస్ట్రేషన్ వాహనంలో పట్టణంలో కలియతిరిగినట్లు సమాచారం. వారు ఇక్కడికి రావడానికి కారణమేంటి? పోలీసులు మాత్రం పశువుల దొంగలుగా భావిస్తున్నా.. హిందూపురంలో ఉండి ఇక్కడ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటానికి వచ్చారా? రాజకీయపరమైన అంశాలేమైనా ముడిపడి ఉన్నాయా? అనే అనుమానాలు వినిపిస్తున్నాయి.

- వారు ఎందుకొచ్చారు?
- పగలంతా షాపులో... రాత్రికి ఎక్కడ?
- పొలంలోని పాత భవనంలో వారంపాటు ఉన్నట్లు అనుమానం



పగలంతా షాపులో...

హైదరాబాద్‌కి చెందిన వారిగా అనుమానిస్తున్న వ్యక్తులు వైసీపీ నాయకుడికి చెందిన మటన్ షాపులో పనిచేస్తున్నట్లు సమాచారం. వీరిలో కొంతమంది మాత్రమే షాపులో ఉండగా, మరికొంతమంది వాహనాల్లో తిరిగితుండేవారని వీరిని అనుసరించిన వ్యక్తులు పేర్కొంటున్నారు. వారు పగలు షాపులో ఉంటూ రాత్రిళ్లు తూముకుంట పారిశ్రామికవాడలోని పాతబడిన భవనంలో ఉంటున్నట్లు తెలిసింది. దీంతో ఓ పోలీసు అధికారి అక్కడికి వెళ్లి ఆరా తీయగా.. వారి అనవాలు దొరకలేదు.

పోలీసులపై ఫైర్ అయిన వైసీపీ నేత

'మరణాయుధాలతో రెక్కీ' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' బుధవారం ప్రచురించిన కథనం పోలీసు వర్గాలతోపాటు రాజకీయ నాయకుల్లో అలజడి రేపింది. ఎన్నడూలేనివిధంగా మరణాయుధాలతో పురంలో రెక్కీ నిర్వహించడం ఏమిటని చర్చించుకున్నారు. దీంతో జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఉన్నతాధికారుల ఆదేశాలతో స్థానిక పోలీసులు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వారు నాలుగు రోజుల క్రితమే పురం వదిలి వెళ్లిపోయినట్లు తెలిసింది. 'ఆంధ్రజ్యోతి' కథనంతో ఓ పోలీసు అధికారి.. వైసీపీ నాయకుడిని స్టేషన్‌కి పిలిచారు. ఆ నాయకుడు.. పోలీసు అధికారిపై తీవ్రంగా మండిపడినట్లు సమాచారం. 'ఆంధ్రజ్యోతి'లో కథనం వస్తే తమ నాయకుడిని స్టేషన్‌కి రమ్మంటారా అని పోలీసు అధికారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీంతో కేసును ఇంతటితో మూసేయడానికి సిద్ధమైనట్లు సమాచారం. ఎన్నడూలేని విధంగా పురంలో మరణాయుధాలతో రెక్కీ నిర్వహించడం తీవ్ర చర్చనీయాశంగా మారింది. వారిని పోలీసులు పట్టుకుని, విచారిస్తే నిజానిజాలు తెలిసే అవకాశం ఉంది.

ఉష్ణోగ్రతలు (గురు)

	గరిష్ఠం	కనిష్ఠం
పుట్టపర్తి	41.0	26.0
కదిరి	40.0	24.0
ధర్మవరం	41.0	26.0
హిందూపురం	39.0	23.0
పెనుకొండ	39.0	25.0

రంజాన్ వేళలు

	ఇఫ్తార్	సెహరీ
పుట్టపర్తి	6.35 శుక్రవారం (సాయంత్రం)	4.51 శనివారం (ఉదయం)
కదిరి	6.32 శుక్రవారం (సాయంత్రం)	4.57 శనివారం (ఉదయం)
ధర్మవరం	6.37 శుక్రవారం (సాయంత్రం)	4.54 శనివారం (ఉదయం)
హిందూపురం	6.35 శుక్రవారం (సాయంత్రం)	4.58 శనివారం (ఉదయం)
పెనుకొండ	6.34 శుక్రవారం (సాయంత్రం)	4.55 శనివారం (ఉదయం)

రంజాన్ తోఫాకు రాం..రాం..!

ఐదేళ్లుగా అందించని వైసీపీ ప్రభుత్వం
టీడీపీ హయాంలో ప్రతి రేషన్‌కార్డుదారుడికి పంపిణీ

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఏప్రిల్ 4: రంజాన్ తోఫా.. ఈ పేరు వింటే పేద ముస్లింమైనార్టీలకు ఎనలేని ఆనందం. ఎలాంటి ఖర్చు లేకుండా రంజాన్ పండుగ జరుపుకున్న పేదలు ఎందరో. ఆర్థిక ఇబ్బందులతో కష్టాలు ఎదుర్కొంటున్న ముస్లింమైనార్టీలు పండుగపస్తులు ఉండకూడదనే ఉద్దేశంతో అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో నారా చంద్రబాబునాయుడు చంద్రన్న రంజాన్ తోఫాను తీసుకొచ్చారు. నాలుగు రకాల వస్తువులతో అందించే కిట్లను తెల్లరేషన్‌కార్డు ఉన్న ముస్లిం మైనార్టీలకు అందించారు. అప్పటి ధరలకు అనుగుణంగా రూ. 400లు విలువ చేసే ఈ కిట్టును జిల్లాలో దాదాపు రూ. 1.50 లక్షల మందికిపైగా లబ్ధిదారులకు అందించారు. అయితే అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం ముస్లింమైనార్టీల సంక్షేమానికి గండికొట్టిందనే చెప్పాలి. రంజాన్ తోఫాను రద్దు చేసింది.

టీడీపీ హయాంలో రంజాన్ తోఫా

టీడీపీ ప్రభుత్వ హయాంలో తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ముస్లిం కుటుంబానికి పౌరసరఫరాల శాఖ ద్వారా రంజాన్ తోఫాలను అందించింది. అప్పటి ధరల ప్రకారం ఆ కిట్టులో రూ. 200లు విలువ చేసే 5 కేజీల గోధుమపిండి, రూ. 80లు విలువ చేసే 2 కేజీల చక్కెర, రూ. 60లు విలువ చేసే 1 కేజీ సేమియా, రూ. 60లు విలువ చేసే 100 గ్రాముల నెయ్యి లబ్ధిదారులకు అందజేసింది. రాష్ట్రవ్యాప్తంగా 12 లక్షల ముస్లింమైనార్టీ కుటుంబాలకు దాదాపు రూ. 48 కోట్ల వరకూ ఖర్చు చేసినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఇలా అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం రంజాన్ తోఫాను అందజేసింది.

వైసీపీ అధికారంలోకి రాగానే తోఫా కట్...

వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రంజాన్ తోఫాకు రాం.. రాం చెప్పేసింది. ముస్లింమైనార్టీలకు అండగా ఉంటామంటూనే ఆ వర్గాలను ఏ సంక్షేమ పథకానికి నోచుకోకుండా చేసిందన్న విమర్శలు ఉన్నాయి. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క పండుగకూ తోఫాలు అందించకపోవడంపై ముస్లింమైనార్టీలు మండిపడుతున్నారు. అన్ని రకాల సంక్షేమ పథకాలకు దూరం చేసిన వైసీపీ ప్రభుత్వం రంజాన్ తోఫాలను అటకెక్కించి పండుగ పూట పేద ముస్లింమైనార్టీలను పస్తులుండేలా చేసిందని ఆ వర్గాలు ఆవేదన చెందుతున్నాయి.



రంజాన్ తోఫా కిట్ల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అప్పటి సీఎం చంద్రబాబునాయుడు, చిత్రంలో పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి



పేద ముస్లింల పొట్ట కొట్టారు..

వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముస్లింమైనార్టీలపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తోంది. వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను రద్దు చేసింది. కార్పొరేషన్ల ద్వారా అందాల్సిన సబ్సిడీ లోన్లను రద్దు చేసింది. పేద ముస్లిం మహిళలకు అందించే ఉచిత కుట్టు మిషన్లను రద్దు చేసింది. ప్రతి పేద ముస్లిం రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన రంజాన్ తోఫాను దూరం చేసి పొట్ట కొట్టింది. ప్రస్తుతం పేద ముస్లిం మైనార్టీలు ఇప్పుడున్న ధరలతో పండుగను అరకొరగా జరుపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

- గౌస్‌మొహిద్దీన్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్



రంజాన్ తోఫాతో పండుగ జరుపుకునేవాళ్లం

టీడీపీ గవర్నమెంట్‌లో అందించిన రంజాన్ తోఫాతో రెండు రోజుల పాటు పండుగ జరుపుకునేవాళ్లం. పండుగ రోజు సేమియా కీరు, రొట్టెలు చేసుకునేవాళ్లం. మిగిలిన వాటితో మరుసటి రోజున వంటలు చేసుకొని పండుగను ఆనందంగా జరుపుకునేవాళ్లం. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రంజాన్ తోఫాను నిలిపివేసి అన్యాయం చేసింది. పండుగ పూట కూడా మమ్మల్ని ఇలా ఇబ్బందిపెట్టడం ఏం బాగోలేదు.

- మహమ్మద్ గౌస్, శింగనమల

సజావుగా పింఛన్ల పంపిణీ: పీడీ

అనంతపురం క్లాక్‌టవర్, ఏప్రిల్ 4: వలంటీర్లు లేకున్నా పింఛన్ల పంపిణీ సజావుగా సాగుతోందని డీఆర్‌డీఏ-వైకేపీ పీడీ నరసింహారెడ్డి పేర్కొన్నారు. కక్కలపల్లి, నారాయణపురం గ్రామ పంచాయతీల పరిధిలో పింఛన్ల పంపిణీ ప్రక్రియను గురువారం పీడీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాకు 2,89,131 మంది లబ్ధిదారులకు సంబంధించి రూ.86.58కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. బుధవారం బ్యాంకుల నుంచి నిధులు డ్రా చేసి అదేరోజు సాయంత్రం నుంచి పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. 92 శాతం పింఛన్ల పంపిణీతో రాష్ట్రంలో జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు.

2,40,224 మందికి...

పుట్టపర్తి రూరల్: సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా గురువారం నాటికి 2,40,224 మందికి పంపిణీ చేసినట్లు డీఆర్‌డీఏ పీడీ నరసయ్య తెలిపారు. 32 మండలాల్లోని 5 అర్బన్ సెంటర్లలో పంపిణీ ప్రక్రియ సాగిందన్నారు. 2,72,535 మంది పింఛన్‌దారులు ఉండగా 2,40,224 మందికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన వారికి రెండు రోజుల్లో అందజేస్తామన్నారు. దివ్యాంగులు, నడవలేని వృద్ధులకు సంబంధించి ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలోని కొన్ని సచివాలయాలకు పింఛన్ నిధులు ఆలస్యంగా రావడంతో పంపిణీ ఆలస్యంగా చేపట్టారు. కాగా పుట్టపర్తి రూరల్ మండలంలో వృద్ధులు, దివ్యాంగులకు ఎంపీడీఓ నాగేశ్వరరెడ్డి, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేశారు.

గాండ్లపర్తి ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

రాప్తాడు, ఏప్రిల్ 4: ఎన్నికల కోడ్ ఉల్లంఘించి వైసీపీ ప్రచారంలో పాల్గొన్న గాండ్లపర్తి ఫీల్డ్ అసిస్టెంట్‌ను శంకర్‌ను అధికారులు సస్పెండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గాండ్లపర్తికి వచ్చినప్పుడు ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ ప్రచార రథం ఎక్కి ఎమ్మెల్యే పక్కన నిలబడి ప్రచారం చేశాడు. దీనిపై గురువారం ఆంధ్రజ్యోతిలో వార్త ప్రచురితమైంది. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన ఫీల్డ్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేసినట్లు రాప్తాడు ఎంపీడీఓ గీతావాణి, ఏపీఓ సావిత్రి తెలిపారు.

వ్యసనంతో పతనం

చైన్ స్నాచర్‌గా మారిన జవాను
ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు
12 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం

అనంతపురం క్రైం, ఏప్రిల్ 4: క్రికెట్ బెట్టింగ్, దురలవాట్లకు బానిసలైన ముగ్గురిని చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాల చోరీ కేసులలో పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో ఒకరు ఆర్మీ జవాన్ కావడం గమనార్హం. డీపీఓలో ఇన్‌చార్జి ఎస్పీ విజయ భాస్కర్ రెడ్డి ఈ కేసుల వివరాలను వెల్లడించారు.

● నార్పల మండలం కేశేపల్లికి చెందిన వేణు ఇండియన్ ఆర్మీలో జవాను. ప్రస్తుతం సెలవులో ఉన్నాడు. క్రికెట్ బెట్టింగ్, పేకాట వంటి వ్యసనాలకు బానిసయ్యాడు. భారీగా అప్పులు చేశాడు. వాటిని తీర్చేందుకు చైన్ స్నాచింగ్‌లు ప్రారంభించాడు. అనంతపురం, కురుగుంటలో చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డాడు. డీఎస్పీ బీవీ శివారెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ సీఐ రామకృష్ణారెడ్డి నేతృత్వంలోని పోలీసుల బృందం కట్టకిందపల్లి సమీపంలో నిందితుడిని అరెస్టు చేసింది. నిందితుడి నుంచి 9 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

● కంబదూరు మండలం వెంకటాంపల్లికి చెందిన ఎనుముల మారుతీ ప్రసాద్, ముడావత్ రామ్లానాయక్ స్నేహితులు. క్రికెట్ బెట్టింగ్, పేకాట తదితర వ్యసనాలకు బానిసలై.. అప్పులు చేశారు. వాటిని తీర్చడానికి, వ్యసనాలను కొనసాగించేందుకు చైన్ స్నాచింగ్, బైక్ దొంగతనాలు ప్రారంభించారు. ఏడాదిన్నర కాలంలో అనంతపురం టూటౌన్, త్రీటౌన్, తాడిపత్రి, ధర్మవరం, బత్తలపల్లి, కర్ణాటకలోని బళ్లారి, సింధనూరు ప్రాంతాల్లో బైక్‌లను దొంగిలించారు. వీరిపై గతంలో అనంతపురం వన్‌టౌన్, టూటౌన్, తాడిపత్రి అర్బన్, పావగడ పోలీస్‌స్టేషన్లలో చైన్ స్నాచింగ్ కేసులు ఉన్నాయి. సీసీఎస్ సీఐ ఇస్మాయిల్ తదితరులతో కూడిన పోలీసుల బృందం వీరిని గార్లదిన్నె సమీపంలో అరెస్టు చేసింది. నిందితుల నుంచి మూడు తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.



స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలను చూపుతున్న పోలీసులు

జెల్లిపల్లిలో దొంగల భయం

ఐదు ఎకరాల్లో డ్రిప్‌వైరు చోరీ
రూ. 75 వేల మేర నష్టం

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 4: కంబదూరు మండల పరిధిలోని జెల్లిపల్లిలో దొంగల భయం పట్టుకుంది. వ్యవసాయ పరికరాలను టార్గెట్ చేసుకుని దొంగలు వాటిని ఎత్తుకుని వెళుతున్నారు. బుధవారం రాత్రి రైతు అనిల్‌కు సంబంధించిన ఐదు ఎకరాల్లో ఏర్పాటు చేసిన డ్రిప్ వైరును గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించుకుని వెళ్లారు. దీని విలువ సుమారు రూ. 75 వేలు వుంటుందని బాధిత రైతు తెలిపాడు. అప్పు చేసి తెచ్చుకున్న డ్రిప్ సామగ్రిని దొంగలు ఎత్తుకుని వెళ్లడంతో ఆర్థికంగా మరోభారం తనపై పడుతోందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. బాధిత రైతు కంబదూరు పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశాడు.



ఆగిన రైతు గుండె

మిరపపంట సాగుకు రూ.20 లక్షల వరకు అప్పు
పంట దిగుబడి బాగున్నా.. ధర రోజురోజుకూ పతనం
ఛాతిలో నొప్పితో కుప్పకూలి మృత్యుఒడిలోకి..

పామిడి, ఏప్రిల్ 4: ఎన్నో ఆశలతో మిరపపంటను సాగు చేశాడు. సాగు చేసిన పంట ధర రోజురోజుకూ కుదేలవడంతో రైతు నాగరాజు (40) గుండె ఆగి కుప్పకూలాడు. మండలంలోని రామగిరిలో గురువారం ఈ సంఘటన చోటుచేసుకుంది. మండలంలోని రామగిరి గ్రామానికి చెందిన నాగరాజు, మారెమ్మ దంపతులు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అతడికున్న మూడు ఎకరాల పొలంతోపాటు మరో ఎనిమిది ఎకరాలను కౌలుకు తీసుకొని మిరపపంట సాగుచేశాడు. పంటసాగు చేసేందుకు, కౌలుకు దాదాపు రూ. 20 లక్షల వరకు అప్పు చేశాడు. పంట దిగుబడి మంచిగా ఉండటంతో తన అప్పులు తీరుతాయని భావించాడు. అయితే ధర రోజురోజుకూ పతనం అవుతుండటంతో కుంగిపోయాడు. అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి రావడంతో కిందపడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. కుటుంబ పెద్దదిక్కును కోల్పోయిన ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



నాగరాజు (ఫైల్)

ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

యాడికి, ఏప్రిల్ 4: ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగలను గురువారం అరెస్టు చేసినట్లు సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు. ఈనెల 30న మండలంలోని పెద్దపేట గ్రామంలో ఇంటి తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారని, బాధితుల ఫిర్యాదుమేరకు కేసు కేసు నమోదు చేశామన్నారు. బుధవారం యాడికిలో వాహనాలను తనిఖీ చేస్తుండగా హైదరాబాద్‌కు చెందిన గిరిజన్‌కుమార్, సూర్యచంద్ర, ప్రేమ్‌సాయి అనుమానాస్పదంగా తిరుగుతుండగా వారిని అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందన్నారు. యాడికిలోని కుంటలో, పెద్దపేట గ్రామంలో తాము దొంగతనానికి పాల్పడినట్లు వారు అంగీకరించారని సీఐ వివరించారు. తెలంగాణ రాష్ట్రం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడు కేసులు, కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒకటి, సూరరాం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక కేసు వారిపై ఉన్నట్లు విచారణలో తెలిపారన్నారు. వారివద్ద నుంచి 4గ్రాముల బంగారం, కొన్ని వెండి ఆభరణాలు సీజ్‌చేసినట్లు తెలిపారు. ముగ్గురిని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపామన్నారు.



అంతర్రాష్ట్ర దొంగలను చూపుతున్న సీఐ

మర్తాడులో పట్టపగలే చోరీ

50 తులాల బంగారు ఆభరణాలు,
రూ. 2 లక్షల నగదు ఎత్తుకెళ్లిన దుండగులు

గార్లదిన్నె, ఏప్రిల్ 4: తాళం వేసిన ఇంట్లోకి దొంగలు చొరబడి సుమారు 50 తులాలు బంగారు ఆభరణాలు, రూ. 2 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. మర్తాడు గ్రామంలో గురువారం ఈ సంఘటన చోటు చేసుకుంది. మాజీ సర్పంచ్ రామసుబ్బారెడ్డి మృతిచెందడంతో భార్య తులసమ్మ ఒక్కటే ఇంటో ఉంటోంది. వారి కుమారుడు వంశీకృష్ణారెడ్డి ఢిల్లీలో ఉద్యోగం చేస్తున్నాడు. కాగా గురువారం తిమ్మపేటలోని బంధువుల ఇంట్లో కార్యక్రమానికి తులసమ్మ ఉదయం 11 గంటలకు వెళ్లింది. ఇదే అదునుగా భావించిన దొంగలు ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న 50 తులాల బంగారు, రూ. 2 లక్షలను చోరీ చేశారు. కార్యక్రమం ముగిసిన అనంతరం గ్రామానికి వచ్చిన తులసమ్మ ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించింది. అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటశివారెడ్డి, శింగనమల సర్కిల్ సీఐ శ్రీధర్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. నల్లమాస్కులు ధరించి ముగ్గురు ఇంటిలో నుంచి బయటకు రావడం చూసినట్లు పోలీసులకు ఓ విద్యార్థి సమాచారం అందించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం

నవోదయ ఫలితాల్లో విశ్వం విద్యార్థుల ప్రతిభ



నవోదయ ప్రవేశాలు సాధించిన విశ్వం విద్యార్థులు

తిరుపతి(విద్య), ఏప్రిల్ 4: నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నిర్వహించిన పరీక్షలో తిరుపతి విశ్వం విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఆ విద్యాసంస్థల అధినేత విశ్వనాథరెడ్డి తెలిపారు. 39 మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి నవోదయ పాఠశాలల్లో ప్రవేశాలు సాధించారని వెల్లడించారు. లక్ష్మీశ్రీ, జ్యోత్స్న, ఉదయశ్రీ, లాస్య, గౌతంకుమార్, కేతన్ భాస్కర్, లిఖిత, గంగజయదీప్‌రెడ్డి తదితరులు ప్రవేశాలు పొందిన వారిలో ఉన్నారని చెప్పారు. అకడమిక డైరెక్టర్ ఎన్. విశ్వచందన్‌రెడ్డి, కరస్పాండెంట్ ఎన్.తులసీ విశ్వనాథ్ విద్యార్థులను అభినందించారు. వారు మాట్లాడుతూ 34 సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో జరిగే సైనిక్, నవోదయ, మిలిటరీ పాఠశాల వంటి పోటీ పరీక్షలకు తమ సంస్థ అత్యుత్తమమైందిగా పేరుగాంచిందని చెప్పారు.

స్పాట్‌లో అయ్యవార్లకు తాగునీటి కష్టాలు

క్యాన్లు ఉదయం దించి తర్వాత పట్టించుకోని అధికారులు
భోజనం వేళ గురువులకు తప్పని ఇబ్బందులు

అనంతపురం విద్య, ఏప్రిల్ 4: అయ్యవార్లకూ తాగునీటి కష్టాలు తప్పడం లేదు. 10వ తరగతి మూల్యాంకనం అనంతపురంలోని కేఎస్ఆర్ హైస్కూల్, కేఎస్ఆర్ జూనియర్ కళాశాలలోని పలు గదుల్లో జరుగుతోంది. ఈ నెల 1వ తేదీ నుంచి స్పాట్ మొదలైంది. ఎండాకాలంలో ఇంటిపట్టున నీడన కూర్చున వారికి సైతం గంటకోసారి నీళ్లు తాగాలని పిస్తుంది. మరి స్పాట్ కేంద్రంలో గంటల తరబడి కూర్చుని పేపర్లు దిద్దుతూ మార్కులు వేసే టీచర్ల పరిస్థితి ఆలోచించాల్సిన పనిలేదు. స్పాట్‌లో వందలాది మంది టీచర్లు పేపర్లు దిద్దుతున్నారు. అయితే ఉపాధ్యాయులకు సరిపడా తాగునీటిని అధికారులు అందుబాటులో ఉంచడం లేదు. ఉదయం కొన్ని వాటర్ క్యాన్లు, డ్రములో దించి నీళ్లు నించి వదిలేస్తున్నారు. అయితే ఆ నీళ్లు మధ్యాహ్నానికి ఖాళీ అవుతున్నాయి. 40 డిగ్రీలకుపైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ఎండల వేడి నేపథ్యంలో టీచర్లు దాహం తీర్చుకునే స్థాయిలో నీళ్లు అందుబాటులో ఉండటం లేదు. భోజన సమయానికి ఖాళీగా క్యాన్లు, డ్రమ్ములు ఉంటుండంతో ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు మండిపడుతున్నారు. జిల్లా విద్యాశాఖ, పరీక్షల విభాగం అధికారులు టీచర్లు, సంఘాల నేతల దాహం కేకలను పెడ చెవిన పెడుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి.



ఖాళీగా దర్శనమిస్తున్న డ్రమ్ములు, క్యాన్లు



బాటిల్ సగమైనా నిండకుండా పోతుందా... చూద్దాం..

మహిళ ఆత్మహత్య

డీ.హీరేహాళ్, ఏప్రిల్ 4: మండలంలోని వసగుడ్డం గ్రామానికి చెందిన కావేరి(33) అనే మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. వసగుడ్డం గ్రామానికి చెందిన గోనప్పకు కర్ణాటక కరుగోడు గ్రామానికి చెందిన కావేరితో రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఐదు నెలల పాప ఉంది. కొద్దిరోజులుగా కుటుంబ కలహాలు తరచూ జరుగుతుండటంతో తీవ్ర మనస్థాపం చెందింది. దీంతో గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో కావేరి ఫ్యాన్‌కు ఉరివేసుకుంది. గమనించిన కుటుంబసభ్యులు తలుపులు బద్దలు కొట్టి చూడగా అప్పటికే మృతిచెందింది. సమాచారం అందుకున్న ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి ఘటనా స్థలానికి వెళ్లి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

అనంతపురం న్యూటౌన్/ గార్లదిన్నె, ఏప్రిల్ 4: స్థానిక ఉన్నత పాఠశాల సమీపంలో రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మరణించాడని రైల్వే పోలీసులు తెలిపారు. ఆ వ్యక్తికి 40 సంవత్సరాలు ఉంటాయని, మృతుడి శరీరం గుర్తుపట్టలేని విధంగా ఉందని, మృతదేహాన్ని అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని అన్నారు. తెలిసిన వారు 85002 38200, 99088 37888ను సంప్రదించాలని సూచించారు.

పాలిటెక్నిక్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

హాజరుశాతం తక్కువ కావడంతో డిటెయిన్ చేసిన లెక్చరర్లు
నిద్రమాత్రలు మింగిన విద్యార్థి
విద్యార్థి సంఘాల ఆందోళన

అనంతపురం సెంట్రల్, ఏప్రిల్ 4: అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం అభ్యసిస్తున్న చరణ్ గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తాను ఉంటున్న ప్రైవేటు హాస్టల్‌లో నిద్రమాత్రలు మిగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు పరమేష్, కుళ్లాయిస్వామి బాధిత విద్యార్థి కుటుంబం తరపున ఆందోళనకు దిగారు. కళాశాలకు చేరుకుని అధికారులతీరుపై మండిపడ్డారు. చరణ్ తరచూ అనారోగ్యానికి గురవుతుండటంతోనే తరగతులకు సరిగా హాజరుకాలేకపోయాడన్నారు. అటెండెన్స్ సరిగా లేదని లెక్చరర్లు చరణ్‌ను డిటెయిన్ చేశారన్నారు. తనకు ఆరోగ్యం సరిగాలేనందునే తరగతులకు హాజరుకాలేకపోతున్నానని లెక్చరర్లను వేడుకున్నా వారు పట్టించుకోలేదన్నారు. బాధ్యులైన లెక్చరర్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్ జయచంద్రారెడ్డి మాట్లాడుతూ హాజరుశాతం 65గా నమోదైతే పరీక్షకు అనుమతి ఇస్తామన్నారు. అనారోగ్యం కారణంగా హాజరుశాతం తగ్గితే డాక్టర్ వైద్య చికిత్సలకు సంబంధించిన ధృవీకరణపత్రమిస్తే అధికారులతో మాట్లాడి అవకాశం కల్పించాలని కోరతామన్నారు.

హాజరుశాతం 59గా నమోదైంది: లెక్చరర్ రాధిక

చరణ్ హాజరుశాతం 59గా ఉంది. మీ కుమారుడు కళాశాలకు సక్రమంగా రావడంలేదని తండ్రి చిరంజీవికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాము. దీంతో కళాశాలకు ఆయన వచ్చి ఆరాతీశారు. ఆ రోజు కూడా చరణ్ కళాశాలకు రాలేదు. దీంతో తండ్రి అతడిని పిలిపించి హెచ్చరించాడు. మిడ్‌ఎగ్జామ్స్‌లోనూ పాసు మార్కులు రాలేదు. అనారోగ్యానికి సంబంధించిన పత్రాలను సమర్పించాలని కోరినా ఇవ్వలేదు. డిటెయిన్ లేకుండా చూడాలని చరణ్ నెలక్రితం వచ్చి అడిగాడు. నా చేతిలో ఏమీలేదని చెప్పాను.

సమాచారమివ్వలేదు: చరణ్ తండ్రి చిరంజీవి

నా కుమారుడు చరణ్ తరగతులకు సక్రమంగా హాజరుకావడంలేదని అధికారులు నాకు సమాచారమివ్వలేదు. అనారోగ్యంతో బాధపడుతుంటే పలుమార్లు కర్నూలు ఆస్పత్రిలో వైద్యచికిత్సలు చేయించాను. ఈ విషయాన్ని మెకానికల్ బ్రాంచ్ హెచ్ఓడీకి, లెక్చరర్‌లకు తెలిపాను. ఆ సమయంలో మాత్రమే కళాశాలకు వెళ్లలేదు. అప్పుడేమో ఆరోగ్యం జాగ్రత్త.. బాగా చూపించుకోమన్నారు. ఇప్పుడేమో అటెండెన్స్‌లేదని డీటైన్ చేశారు. దీంతో పరీక్షలు రాయలేనన్న బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. న్యాయంచేసి పరీక్షలు రాసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.



వైద్యచికిత్సలు పొందుతున్న విద్యార్థి చరణ్, అధికారులతో మాట్లాడుతున్న కుటుంబ సభ్యులు

జగన్ పాలనలో అభివృద్ధి శూన్యం

- ఆత్మీయ సమావేశంలో టీడీపీ కూటమి అభ్యర్థి కందికుంట



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట వెంకటప్రసాద్

గాండ్లపెంట, ఏప్రిల్ 4: సీఎం జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని, ఎక్కడా ఎలాంటి అభివృద్ధి జరగలేదని టీడీపీ కూటమి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని ఎస్‌ఆర్ ఫంక్షన్‌హాల్లో గురువారం టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా కందికుంట హాజరయ్యారు. తొలుత ఆయనకు కూటమి నాయకులు, కార్యకర్తలు పూలమాలతో స్వాగతం పలికారు. అలాగే శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. తరువాత కందికుంట మాట్లాడుతూ.. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులను, కార్యకర్తలను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎవరూ వైసీపీ చెబుతున్న కల్లిబొల్లి మాటలను నమ్మరాదన్నారు. గడిచిన ఐదేళ్లలో సీఎం జగన్ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. కేవలం బటన్‌లు నొక్కుతున్నారన్నారు. కొన్ని పథకాలను మాత్రం ఇలా ఇచ్చి.. అలా పన్నుల రూపంలో తిరిగి వసూలు చేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రం అభివృద్ధి కావాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. గతంలో రూ. 200 ఉన్న పింఛన్‌ను చంద్రబాబే రెండువేలకు పెంచారని గుర్తు చేశారు. నాయకలు, కార్యకర్తలు సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని సూచించారు. అలాగే వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. వైసీపీ ఎక్కడి నుంచో వలస వచ్చిన వారిని ఇక్కడ ఎమ్మెల్యే, ఎంపీ గా నిలబెట్టిందని, అలాంటి వారు నేడు ఇక్కడ, రేపు ఎక్కడో అన్న చందంగా ఉంటారని తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో సైనికుల్లా పనిచేసి, కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషిచేయాలని కోరారు. వాల్మీకి పాఠశాల అధినేత పవన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ వైసీపీ కార్యకర్తలను సైతం మోసం చేశారన్నారు. అందుకే ప్రస్తుతం చాలామంది ఆ పార్టీని వదలి కూటమిలోకి చేరుతున్నారని తెలిపారు. తర్వాత కందికుంట సమక్షంలో పలువురు వైసీపీ నాయకులు టీడీపీలోకి చేరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ చైర్మన్ వెంకటరమణారెడ్డి, మండలకన్వీనర్లు కొండయ్య, అంజనప్పనాయుడు, నాయకులు బాహుద్దీన్, గరికల్లి రామకృష్ణారెడ్డి, సర్పంచ్ సుధాకర్, వెంకటరమణారెడ్డి, శివప్పనాయుడు, అక్రమ్‌బాషా, పవన్‌కుమార్, జడ్పీటీసీ మాజీ శ్రీరాములు నాయుడు, చంద్ర, మునాఫ్, కాకర్ల రవీంద్రరెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి గెలుపునకు కృషి చేయండి

- టీడీపీ, జనసేన శ్రేణులకు మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి పిలుపు
- కష్ట పడిన వారికి గుర్తింపు ఇస్తామని వెల్లడి
- టీడీపీ, జనసేనలోకి 150 కుటుంబాల చేరిక


టీడీపీ,జనసేనలోకి చేరిన వారితో పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె

కొత్తచెరువు, ఏప్రిల్ 4: వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని, కష్టపడిన వారిని గుర్తించి తగిన ప్రాధాన్యం ఇస్తామని మాజీ మంత్రి పల్లెరఘునాథ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం సుమారు 150 కుటుంబాల వారు టీడీపీ, జనసేన పార్టీలలోకి చేరారు. టీడీపీ మండల కన్వీనర్ అడపాల రామకృష్ణ, నాయకులు సమిటి చంద్ర, గాజుల చంద్ర, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పత్తి చంద్రశేఖర్, పూల శివ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొనేందుకు మాజీమంత్రి పల్లెతో పాటు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరారెడ్డి వచ్చారు. వారు రాగానే నాలుగు రోడ్ల కూడలిలో బాణాసంచా కాల్చుతూ.. ఘన స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీగా సభాప్రాంగణానికి చేరుకున్నారు. అక్కడ తొలుత 150 కుటుంబాల వారు టీడీపీ, జనసేన పార్టీలలోకి చేరారు. వారికి పల్లె రఘునాథ రెడ్డి, పత్తిచంద్రశేఖర్ కండువాలు వేసి పార్టీలలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పల్లె మాట్లాడుతూ... త్వరలో జరిగే ఎన్నికలు ఎంతో కీలకమని, రాష్ట్ర భవిష్యత్తును మార్చేవని, కావున ప్రతిఒక్కరూ కూటమి గెలుపునకు సైనికుల్లా పని చేయాలని సూచించారు. పార్టీలో కష్టపడిన వారిని గుర్తించి తగిన ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. అరాచక వైసీపీ పాలనకు అందరం కలిసి స్వస్తి పలుకుదామని పిలుపునిచ్చారు. సామాజిక పింఛన్ల పంపిణీని ప్రభుత్వం రాజకీయ దురుద్దేశ్యంతో జాప్యం చేస్తోందని ఈ సందర్భంగా విమర్శించారు. దీనికి వలంటీర్లు లేనికారణం చూపుతూ ఆ నిందను ప్రతిపక్ష పార్టీలపై సీఎం జగన్ నెట్టుతున్నారని మండి పడ్డారు. తాము వలంటీర్లకు వ్యతిరేకం కాదన్నారు. కూటమి అధికారంలోకి వచ్చినా వలంటీర్, సచివాలయ వ్యవస్థ కొనసాగుతాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఎన్నికల వేళ 193 చెరువులకు నీరందిస్తామని రైతులను, ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. గత ఐదేళ్లలో నింపని చెరువులను ఎన్నికలప్పుడు నింపుతామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇలాంటి వారు మనకు అవసరమా అని ప్రశ్నించారు. సింధూరా రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా సాగేలా చూడండి: ఎస్పీ



పోలీస్ స్టేషన్‌లో వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ

తనకల్లు, ఏప్రిల్ 4: ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ మాధవరెడ్డి సిబ్బందికి సూచించారు. మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక వివరాలను ఎస్ఐ ధరణీబాబును అడిగి తెలుసుకున్నారు. తర్వాత చీకటిమానుపల్లి వద్ద అన్నమయ్య జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా సరిహద్దులలోని చెక్‌పోస్టులు నిరంతరం పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట రూరల్ సీఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

టీడీపీలోకి వైసీపీ నాయకుడి చేరిక


పరిటాల శ్రీరామ్ సమక్షంలో టీడీపీలోకి చేరిన బత్తిని నగేశ్

ధర్మవరం, ఏప్రిల్ 4: పట్టణంలోని 25వ వార్డుకు చెందిన వైసీపీ నాయకుడు బత్తిని నగేశ్ గురువారం రాత్రి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాలశ్రీరామ్ సమక్షంలో ఆ పార్టీలోకి చేరారు. ఆయనకు పరిటాలశ్రీరామ్ కండువా వేసి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో కూటమి అభ్యర్థి సత్యకుమార్ గెలుపునకు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్, నాయకులు భీమనేని ప్రసాద్‌నాయుడు, చీమల రామాంజి, గడ్డం సూరి, క్లస్టర్ రామాంజి, అంకన్న, నారాయణస్వామి, కార్తీక్‌బాబు, సూరి, పూజారి పోతలయ్య, రవి, జనార్దన్, అమర్‌నాథ్‌చౌదరి, కేశవ,రాజు, అంజనేయులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులు బీజేపీలోకి చేరిక


బీజేపీలోకి చేరుతున్న దోలా రాజారెడ్డి

ధర్మవరం, ఏప్రిల్ 4: ధర్మవరం నియోజకవర్గం అసెంబ్లీ కూటమి అభ్యర్థి సత్యకుమార్ సమక్షంలో గురువారం పలువురు వైసీపీ నాయకులు బీజేపీలోకి చేరారు. పట్టణంలోని 28వ వార్డు వైసీపీ ఇన్‌చార్జి డోలా రాజారెడ్డి, నాయకురాలు కంచం లీలావతి, ముదిగుబ్బ బీసీ ఐక్య వేదిక నాయకుడు కొట్టాల శ్రీరాములు తదితరులు చేరగా.. సత్యకుమార్ వారికి బీజేపీ కండువాలు వేశారు. ఎన్నికలలో తన గెలుపుకు సహకరించాలని కోరారు.

వంకరకుంటలో ఎన్నికల ప్రచారం


టీడీపీలో చేరినవారితో మాజీ మంత్రి పల్లె తదితరులు

నల్లమాడ, ఏప్రిల్ 4: మండలంలోని వంకరకుంట పంచాయతీలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర, ఆమె భర్త పల్లె వెంకటకృష్ణకిశోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టారు. తొలుత గ్రామంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కేశవరెడ్డి, మాజీ సర్పంచ్ జయంతిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బాణ సంచా కాల్చి స్వాగతం పలికారు. తర్వాత వారు ఇంటింటా తిరిగి సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బస్టాండ్ కూడలిలో మాజీమంత్రి పల్లె మాట్లాడుతూ వైసీపీ అరాచకాలకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందన్నారు. ఎన్నికల్లో పల్లె సింధూరారెడ్డిని ఎమ్మెల్యేగా, బీకే పార్థసారథిని ఎంపీగా అధిక మోజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండలకన్వీనర్ మైలే శివశంకర్, మాజీ కన్వీనర్ కేశవరెడ్డి, నాయకులు సలాంఖాన్, చంద్రశేఖర్‌రెడ్డి, బుట్టి నాగభూషణనాయుడు, శివప్రసాద్‌రెడ్డి, పాపారాయుడు, రమణ, కులశేఖర్‌నాయుడు, జనసేన నియోజవర్గ ఇన్‌చార్జి పత్తి చంద్రకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

60కుటుంబాలు టీడీపీలోకి చేరిక

వంకరకుంట, బసిరెడ్డిపల్లి, సానేవారిపల్లి గ్రామాల నుంచి 60కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరినవారిలో రమేష్, పవన్, నాగేశ్వరరావు, గంగులప్ప, తిరుమలేష్, నాగరాజు తదితరులు ఉన్నారు.

చంద్రబాబుతోనే ముస్లింల అభ్యున్నతి

కొత్తచెరువు, ఏప్రిల్ 4: ముస్లిం మైనార్టీల అభ్యున్నతి చంద్రబాబుతోనే సాధ్యమని మాజీ మంత్రి పల్లెరఘునాథ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం ముస్లింలకు మాజీ సర్పంచ్ మాణిక్యంబాబా, సైకిల్‌షాపు బాబా, సిమెంట్ మౌలా, అగ్రిగోల్డ్ షబ్బీర్ తదితరులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మాజీ మంత్రి పల్లె ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. తాను మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నసమయంలో మసీదుల అబివృద్ధికి, షాదీఖానాల ఏర్పాటుకు కృషిచేశానన్నారు. చంద్రబాబు రంజాన్ పండుగకు తోఫా ఇచ్చి పేద ముస్లింలకు అదుకునేవారని గుర్తు చేశారు. ముస్లింలకు మళ్లీ మంచి రోజులు రావాలంటే చంద్రబాబు సీఎం కావాలని చెప్పారు. ఇందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. తర్వాత ప్రత్యేక ప్రార్థనలు చేసి విందులో పాల్గొన్నారు. ముస్లిం మైనార్టీనాయకులు, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

కేతిరెడ్డి ఆగడాలు ఇక సాగవ్..

- వైసీపీదంతా అవినీతి, దోపిడీ పాలనే..
- బహిరంగ సభలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్
- సత్యకుమార్ గెలుపే లక్ష్యం: పరిటాల శ్రీరామ్


బహిరంగసభలో మాట్లాడుతున్న సత్యకుమార్‌యాదవ్, పక్కన పరిటాల శ్రీరామ్, బీకే పార్థసారథి

ధర్మవరం, ఏప్రిల్ 4: ధర్మవరం నియోజకవర్గంలో సాగుతున్న రాక్షస పాలనకు చెక్ పెట్టడానికే తాను వచ్చానని, ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆగడాలను ఇక సాగనివ్వని నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆయన బీజేపీ అభ్యర్థిగా ఖరారైన తర్వాత తొలిసారిగా ధర్మవరానికి వచ్చారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్‌తో కలిసి గురువారం ఆయన ఇక్కడికి వచ్చారు. తొలుత బత్తలపల్లి మండలం యర్రాయపల్లి వద్ద సత్యకుమార్‌కు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఎదురెళ్లి ఘన స్వాగతం పలికారు. తర్వాత ధర్మవరం పట్టణానికి ర్యాలీగా వచ్చి ఎన్టీఆర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొన్నారు. ముందుగా సత్యకుమార్ మాట్లాడుతూ.. ప్రశాంతంగా ఉండే ధర్మవరాన్ని వైసీపీ పాలకులు కబ్జాలు, దౌర్జన్యాలు, దోపిడీలతో నాశనం చేశారన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆగడాలు ఇక సాగవన్నారు. తాను ధర్మవరం అభ్యర్థిగా రావడం దైవ సంకల్పంగా భావిస్తున్నానన్నారు. తొలి రోజే తన పర్యటనకు ఇంతటి స్పందన రావడం మరచిపోలేనన్నారు. ఇక్కడ బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి పని చేస్తాయని, అందరి సహకారంతో తప్పకుండా విజయం సాధిస్తాననే విశ్వాసం కలుగుతోందని అన్నారు. ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన ఏకైక లక్ష్యమన్నారు. ఇందుకోసం కేంద్రం పెద్దలతో చర్చించి ప్రణాళికలు తయారు చేశానని తెలిపారు. ఇక్కడ కేతిరెడ్డి చేసిన అక్రమాలు చూస్తుంటే మతి పోతోందన్నారు. కొండలను, చెరువులను కూడా వదలకుండా దోచేశారని విమర్శించారు. ప్రతి పనికి పర్సెంటేజీలు వసూలు చేసి ప్రజలను పీల్చి పిప్పి చేశారని, చివరికి గుడ్‌మార్నింగ్ పేరుతో వీధి వీధి తిరుగుతూ ఖాళీస్థలాలకు ఎసరు పెట్టి కేటురెడ్డిగా మారిపోయారని దుయ్యబట్టారు. ఇక ఆయన ఆగడాలను సాగనివ్వమన్నారు. తన విజయానికి పరిటాలశ్రీరామ్ కంకణం కట్టుకుని పని చేస్తుండటం మరచిపోలేని అనుభూతిని కల్గిస్తోందన్నారు. అంతేకాకుండా మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, జనసేన నాయకుడు చిలకం మధుసూదన్‌రెడ్డి కూడా తన విజయానికి తోడ్పడతారన్నారు. తర్వాత పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఇక్కడ అన్ని అంశాలపై అవగాహన చేసుకున్న తరువాతనే సత్యకుమార్ ధర్మవరానికి వచ్చారన్నారు. సత్యకుమార్ గెలిస్తే ధర్మవరం పేరు ఢిల్లీలో వినపడుతుందని తెలిపారు. ప్రతి టీడీపీ కార్యకర్త బాధ్యతగా తీసుకుని సత్యకుమార్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. హిందూపురం ఎంపీ కూటమి అభ్యర్థి బీకే పార్థసారథి మాట్లాడుతూ.. పార్లమెంట్ స్థానం నుంచి తనను, ధర్మవరం అసెంబ్లీ స్థానం నుంచి సత్యకుమార్‌యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి, టీడీపీ నాయకుడు ఎల్ నరేంద్ర చౌదరి, కదిరి మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, బీజేపీ ఉభయ జిల్లాల అధ్యక్షులు శేఖర్, శ్రీనివాసులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు కమతం కాటమయ్య, గోనుగుంట్ల విజయ్‌కుమార్, నాయకులు చిగిచెర్ల ఓబిరెడ్డి, బీమనేని ప్రసాద్‌నాయుడు పాల్గొన్నారు.

ఘనంగా కొండమహాలక్ష్మి ఉత్సవాలు

మడకశిర రూరల్, ఏప్రిల్ 4: మండలంలోని హరేసముద్రం గ్రామంలో కొండమహాలక్ష్మి దేవత ఉత్స వాలను గురువారం గ్రామస్థులు వైభవంగా ని ర్వహిం చారు. ఈ ఉత్సవాలకు కర్ణాటకలోని చిత్రదుర్గ జగద్గురు పీ ఠాధిపతులు జ్ఞానతీర్థ స్వామి, శంకరాత్మానంద సరస్వ తి స్వామిజీ పాల్గొన్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి ఈ ఉత్సవాల్లో పాల్గొని అ మ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం స్వామీజీల అశీర్వాదం తీసుకున్నారు.

పిచ్చికుక్క దాడిలో ఇద్దరికి గాయాలు


పిచ్చికుక్కదాడిలో గాయపడిన సందేష్

హిందూపురం అర్బన్, ఏప్రిల్ 4: పరిగి మండలం పైడేటి గ్రామంలో గురువారం పిచ్చి కుక్క దాడిలో ఇద్దరు గాయపడ్డారు. సందీప్ అనే చిన్నారి ఇంటి ఎదుట ఆడుకుంటుండగా ఒక్క సారిగా పిచ్చి కుక్క దాడి చేసింది. ఈ దాడిలో సందీప్ ముఖం, చేతులకు గాయాలయ్యాయి. ఆ పక్కనే ఉన్న మహిళ గట్టిగా కేకలు వేయగా ఆమెపై దాడి చేసింది. ఆమెకు పంటి కాట్లు పడ్డాయి. వారి ద్దరినీ హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి బంధువులు తీసుకెళ్లారు. వైద్యులు చికిత్సలు అందించారు. గ్రామస్థులు పిచ్చి కుక్కను చంపేసినట్లు తెలిసింది.

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన జేసీ


సచివాలయంలో సౌకర్యాలు పరిశీలిస్తున్న జేసీ అభిషేక్‌కుమార్

హిందూపురం అర్బన్, ఏప్రిల్ 4: పట్టణంలోని 157వ పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన 8,9 వార్డుల పోలింగ్ బూత్‌లను గురువారం జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ పరిశీలించారు. మార్కెట్ కోసం నిర్మించిన గదుల్లో సచివాల యాలు నిర్వహిస్తున్నారు. అయితే సాధారణ ఎన్నికల నిర్వహణ కోస ఆ సచివాలయాలను తాత్కాలికంగా వేరే గదుల్లోకి మార్చి అక్కడ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నా రు. అలాగే ఓటర్లకు, ఎలక్షన్ డ్యూటీలకు వచ్చే అధికారులకు అక్కడి వసతులపై పరిశీలించారు.

మూడిళ్లలో చోరీ

గోరంట్ల, ఏప్రిల్ 4: పట్టణంలోని పలు వీధుల్లో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీలకు పాల్పడ్డారు. ఈ చోరీల్లో మొత్తం రూ.2.40లక్షల నగదు, ఏడు తులాల బంగారం, ఒక ఆటో ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. గోరంట్లలోని బూడిదదిన్నె ప్రాంతంలో నివాస ముంటున్న చేనేత కార్మికుడు వేణుగోపాల్ దంపతులు వేసవికాలం కావడంతో మిద్దెపైన నిద్రించారు. ఇదే అదనుగా దుండగులు ఇంటి తాళాలు పగలకొట్టి బీరువా లోని రూ. రెండులక్షల నగదు, నాలుగు తులాల బంగా రు ఆభరణాలు చోరీ చేశారని బాధితులు తెలిపారు. అలాగే పంచాయతీ వాటర్ వర్క్స్‌లో పనిచేస్తున్న జయ చంద్ర బుధవారం రాత్రి విధులకు వెళ్లాడు. భర్త ఇంటిలో లేని కారణంగా భార్య ఒక్కటే ఉండలేక ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికెళ్లింది. గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగలకొట్టి రూ.40 వేలు నగదు, మూడు తులాల బంగారు నగదు, వెండి కాళ్లపట్టీలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. అదేవిధంగా తన ఇంటి ఎదుట ఉంచిన ఆటోను చోరీ చేసినట్లు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల వెనుక వైపు ఉన్న శివకుమార్ తెలిపాడు. అతడి భార్య 20రోజుల కిందట అనారోగ్యంతో మృతిచెం దగా, చూడడానికి వస్తున్న కుమారుడు ద్విచక్రవాహన ప్రమాదానికి గురై కాలువిరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇప్పుడు ఆటో చోరీ అయింది. ఆటో చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపాడు.

పీహెచ్‌సీలో నీటి సమస్య

- మోటార్లు చోరీ అవడంతో బంద్ అయిన నీటి సరఫరా
- ఆశావర్కర్లకు తప్పని బిందెల మోత


ఆసుప్రతిలోకి బయటనుంచి బందెలతో నీటిని తీసుకెళ్తున్న ఆశకార్యకర్తలు

నంబులపూలకుంట, ఏప్రిల్ 4: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీటి సమస్య వేధిస్తోంది. నూతనంగా నిర్మించిన ఆస్పత్రి భవనంలో నీరున్నా.. నీటి కొరత నెలకుందని రోగులంటున్నారు. రూ.రెండు కోట్ల వ్యయంతో నిర్మించిన ఆస్పత్రి భవనాన్ని ఇటీవలే ప్రారంభించారు. ఆస్పత్రికి సరిపడా నీరంతా సంపులో నిలువ ఉంది. అయితే నీటిని సరఫరా చేసేందుకు మోటారు ఏర్పాటు చేస్తే, ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు వాటిని చోరీ చేశారు. దీంతో ఇక్కడ నీటి సమస్య నెలకొంది. చేసేదిలేక ప్రతిరోజూ ఇద్దరు ఆశకార్యకర్తలు ఆస్పత్రికి చేరుకుని బిందెలతో బయటి నుంచి నీరు పట్టుకొస్తున్నారు. ఆస్పత్రి అబివృద్ధికి నిధులున్నా.. ఉపయోగించడం లేదు. సిబ్బంది చందాలు వేసుకుని మోటారు తీసుకురావడానికి సిద్ధమయ్యారు. అయితే మోటారు చోరీకి గురవడంపై ఇంతవరకు పోలీసులకు ఫిర్యాదు కూడా చేయలేదు. చికిత్స కోసం ఆస్పత్రికి వచ్చే రోగులు సరిపడా నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం మూత్రశాలలకు వెళ్లాలన్నా కష్టంగా ఉందని పలువురు వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి ఆస్పత్రిలో నీటికొరత లేకుండా చూడాలని వారు కోరుతున్నారు.

త్వరలోనే మోటారు ఏర్పాటు చేస్తాం

ఆసుపత్రిలో సంపునకు ఏర్పాటు చేసిన మోటారు చోరీ అయిన విషయం వాస్తమే. ఈవిషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. మోటారు కోసం సిబ్బంది వద్ద చందాలు వసూలు చేశాం. ఈనిధులతో రెండురోజుల్లో మోటారు ఏర్పాటుచేస్తాం. నిధులు వచ్చిన వెంటనే వారి డబ్బులు తిరిగి వెనక్కు ఇస్తాం. నీటి సమస్య పరిష్కారం కోసం ప్రస్తుతం బిందెలతో నీటిని తెస్తున్నాం

-వైద్యాధికారులు ఆశియా, ఆనంద్‌వర్ధన్

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 4: మండలంలోని కొండకమర్ల దిగువ దళితకాలనీకి చెందిన నల్లగంగోళ్ల చిన్నక్క (61) రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఎస్ఐ వంశీ కృష్ణ తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. చిన్నక్క దినసరి కూలీగా జీవనం సాగిస్తున్నారు. అందులో భాగంగా గురువారం కొండకమర్ల సమీపంలో వేరుశనగ కట్టిని మిషన్‌లో ఆడించడానికి వెళ్లింది. పని అనంతరం యంత్రాన్ని తీసుకెళ్తున్న ట్రాక్టర్‌లో ఇంటికి తిరుగు ప్రయాణం కొద్ది దూరం రాగానే చిన్నక్క పట్టు తప్పి ట్రాక్టర్‌నుంచి కిందికి పడింది. ఆమె తలపై ట్రాక్టర్ టూరు వెళ్లడంతో అక్కడిక్కడే మృతిచెందిందని ఎస్ఐ తెలిపారు. బంధువుల ఫిర్యాదుమేరకు సంఘటనాస్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మృతురాలికి ఒక కుమార్తె సంతానం .

గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడు..

నల్లచెరువు, ఏప్రిల్ 4: మండలంలోని సున్నపుపల్లి వాండ్లపల్లి వద్ద గురువారం గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వృద్ధుడు మృతి చెందారు. ఎస్ఐ కెఎం. లింగన్న తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. తనకల్లు మండలం రాకుంటపల్లికి చెందిన వెంకటరమణ(60) గొర్రెలు వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవారు. ఈ క్రమంలో గురువారం వ్యాపార నిమిత్తం సమీపంలోని పలు గ్రామాల్లో స్కూటీలో తిరిగి ఇంటికి ప్రయాణమయ్యాడు. సున్నపుపల్లివాండ్లపల్లి వద్ద కు రాగానే గుర్తు తెలియని వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టి వెళ్లిపోయింది. దీంతో అతను అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

కదిరిఅర్బన్, ఏప్రిల్ 4: మండలంలోని ఓగ్రామానికి చెందిన బాలిక అదృశ్యమైంది. రూరల్ పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. ఇంటర్ చదువుతున్న ఓగ్రామానికి చెందిన బాలిక గురువారం తెల్లవారుజాము నుంచి కనిపించలేదు. బంధువులు, స్నేహితుల ఇళ్లలో గాలించినా ఆచూకీ తెలియలేదు. దీంతో ఆమె తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదే గ్రామానికి చెందిన ఓ యువకడి పట్ల అనుమానముందని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ మోహన్ తెలిపారు.

86 శాతం పింఛన్ల పంపిణీ

తనకల్లు, ఏప్రిల్ 4: మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం సచివాలయ సిబ్బంది పింఛన్ల పంపిణీ చేపట్టారు. సచివాలయాల వద్ద పింఛన్‌దారులకు నీడ, నీటి సౌకర్యమూ కల్పించారు. మండలవ్యాప్తంగా 7,854మందికి పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా, గురువారం 6,748మందికి పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ పూల నరసింహులు తెలిపారు. ఒక్కరోజులోనే 86శాతం పూర్తి చేశామన్నారు. రాత్రి 7గంటలవరకు పింఛన్ పంపిణీ కొనసాగుతుందన్నారు. మరో నాలుగు శాతం కావచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. మిగిలిన వారికి శుక్రవారం పంపిణీ చేస్తామన్నారు. పింఛన్‌దారులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, అందరికీ పింఛన్లు అందిస్తామని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికల శిక్షణా కాలాన్ని ఆన్‌డ్యూటీగా పరిగణించాలి

పుట్టపర్తి, ఏప్రిల్ 4: ఎన్నికల నిర్వహణకు అవసరమైన శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు శిక్షణ కాలాన్ని ఆన్‌డ్యూటీగా పరిగణించాలని అధ్యక్ష ఉపాధ్యక్ష కార్యదర్శులు శెట్టిపి జయచంద్రారెడ్డి, సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వారు జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో ఏఓ రామాంజనరెడ్డికి వినతిపత్రం అందజేశారు.

సరస్వతీదేవి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

నల్లమాడ, ఏప్రిల్ 4: మండలంలోని కుటాపల్లి గ్రామ ఎంపీయూపీ పాఠశాల ఆవరణలో సరస్వతీ దేవి విగ్రహ ఏర్పాటుకు గురువారం భూమిపూజ చేశారు. ప్రధానోపాధ్యాయుడు చాప్లానాయక్ ఆధ్వర్యంలో అర్చకులు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సరస్వతీదేవి చిత్రపటాన్ని ఉంచి శాస్త్రోక్తంగా భూమి పూజ జరిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ కమిటీ ఎంపిక

ధర్మవరం, ఏప్రిల్ 4: ధర్మవరం బార్ అసోసియేషన్ కమిటీని సీనియర్ న్యాయవాదులు గురువారం కోర్టులో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సింగం కృష్ణమూర్తి, ప్రధానకార్యదర్శిగా గోపీకృష్ణ, ఉపాధ్యక్షుడిగా ఎంఏ కరీం, కార్యదర్శిగా భార్గవి, కోశాధికారిగా అబ్దుల్‌సాబ్‌తో పాటు సభ్యులుగా ఇడపబత్తిని ప్రసాద్, బాబాఫక్రుద్దీన్, శంకరయ్య, మోహన్, నరసింహమూర్తి, పెద్దన్న శివకుమార్‌ను ఎన్నుకున్నారు.


బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు

ఘనంగా కొండమహాలక్ష్మి ఉత్సవాలు

పూజల్లో పాల్గొన్న గుండుమల తిప్పేస్వామి



స్వామివారి ఆశీర్వాదం తీసుకుంటున్న గుండుమల

మడకశిర రూరల్, ఏప్రిల్ 4: మండలంలోని హరేసముద్రం గ్రామంలో కొండమహాలక్ష్మి దేవత ఉత్సవాలను గురువారం గ్రామస్థులు వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు కర్ణాటకలోని చిత్రదుర్గ జగద్గురు పీఠాధిపతులు జ్ఞానతీర్థస్వామి, శంకరాత్మానంద సరస్వతి స్వామిజీ పాల్గొన్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం స్వామీజీల ఆశీర్వాదం తీసుకున్నారు.

నేడు అగళిలో 'జయహో బీసీ'

అగళి, ఏప్రిల్ 4: మండలకేంద్రమైన అగళిలో శుక్రవారం నిర్వహించే జయహో బీసీ సదస్సును విజయవంతం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ కుమారస్వామి కోరారు. ఈ కార్యక్రమానికి టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈరన్న, రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప హాజరవుతారన్నారు. మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన గురువారం ఓ ప్రకటనలో కోరారు.

నేడు భక్తరహళ్లి ఆలయ హుండీ లెక్కింపు

మడకశిర రూరల్, ఏప్రిల్ 4: మండలంలో ప్రసిద్ధిచెందిన భక్తరహళ్లి నరసింహస్వామి, జిల్లేడగుంట ఆంజనేయస్వామి ఆలయాల్లోని హుండీలను శుక్రవారం లెక్కిస్తున్నట్లు దేవాదాయశాఖ ఈఓ నరసంసింహమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఉదయం 8 గంటల నుంచి గ్రామ పెద్దలు సమక్షంలో హుండీలను లెక్కించనున్నట్లు తెలిపారు.

మూడిళ్లలో చోరీ

రూ.2.40లక్షల నగదు, ఏడు తులాల బంగారం, ఆటో ఎత్తుకెళ్లిన దుండగులు

గోరంట్ల, ఏప్రిల్ 4: పట్టణంలోని పలు వీధుల్లో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీలకు పాల్పడ్డారు. ఈ చోరీల్లో మొత్తం రూ.2.40లక్షల నగదు, ఏడు తులాల బంగారం, ఒక ఆటో ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. గోరంట్లలోని బూడిదదిన్నె ప్రాంతంలో నివాసముంటున్న చేనేత కార్మికుడు వేణుగోపాల్ దంపతులు వేసవికాలం కావడంతో మిద్దెపైన నిద్రించారు. ఇదే అదనుగా దుండగులు ఇంటి తాళాలు పగలకొట్టి బీరువాలోని రూ. రెండులక్షల నగదు, నాలుగు తులాల బంగారు ఆభరణాలు చోరీ చేశారని బాధితులు తెలిపారు. అలాగే పంచాయతీ వాటర్ వర్క్సులో పనిచేస్తున్న జయచంద్ర బుధవారం రాత్రి విధులకు వెళ్లాడు. భర్త ఇంటిలో లేని కారణంగా భార్య ఒక్కతే ఉండలేక ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికెళ్లింది. గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగలకొట్టి రూ.40 వేలు నగదు, మూడు తులాల బంగారు నగదు, వెండి కాళ్లపట్టీలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. అలాగే తన ఇంటి ఎదుట ఉంచిన ఆటోను చోరీ చేసినట్లు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల వెనుక వైపు ఉన్న శివకుమార్ తెలిపాడు. అతడి భార్య 20రోజుల కిందట అనారోగ్యంతో మృతిచెందగా, చూడడానికి వస్తున్న కుమారుడు ద్విచక్రవాహన ప్రమాదానికి గురై కాలువిరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇప్పుడు ఆటో చోరీ అయింది. ఆటో చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపాడు.

పట్టపగలే చోరీకి యత్నం

పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాల సమీపంలోని ఓ ఇంట్లో గురువారం పట్టపగలే చోరీకి యత్నించారు. కిష్టప్ప, ఆయన భార్య ఉపాధ్యాయులు. ఇంటికి తాళం వేసి విధులకు వెళ్లారు. ఉదయం 10.30గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నించినట్లు వారు చెప్పారు. గునపాల సాయంతో ఇంటి తలుపులను బద్దలు కొడుతుండగా, శబ్దానికి పై అంతస్తులో అద్దెకుంటున్న వారు వచ్చి పలుకరించారు. దీంతో దుండగలు గోడ దూకి పారిపోయినట్లు చెప్పారు. సీసీ పుటేజీ ఆధారంగా దుండగలు ఎర్రకారులో వచ్చి పట్టపగలే చోరీకి యత్నించినట్లు తెలిసింది. బాధితుల ఫిర్యాదు మేరకు సీఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పోలీలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

గోరంట్ల, ఏప్రిల్ 4: పట్టణంలోని అద్దె ఇంటిలో తోటి విద్యార్థినులతో కలిసి ఉంటున్న అగ్రికల్చర్ బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని కడుపునొప్పి మాత్రలు మింగి గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. విశాఖపట్నానికి చెందిన ఆమె పట్టణంలో ఉంటూ అగ్రికల్చర్ బీఎస్సీ చదువుతోంది. కడుపునొప్పికి ఉపయో గించే మాత్రలు మింగి గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అస్వస్థతకు గురైన ఆమెను తోటి విద్యార్థినులు గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్ ఉష చికిత్సలందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం 108లో హిందూపురం తరలించారు. ఆమె ఆత్మహత్యాయత్నానికి కారణాలు తెలియరావాల్సిఉంది.

పిచ్చికుక్క దాడిలో ఇద్దరికి గాయాలు



పిచ్చికుక్క దాడిలో గాయపడిన సందేశ్

హిందూపురం అర్బన్, ఏప్రిల్ 4: పరిగి మండలం పైడేటి గ్రామంలో గురువారం పిచ్చి కుక్క దాడిలో ఇద్దరు గాయపడ్డారు. సందీప్ అనే చిన్నారి ఇంటి ఎదుట ఆడుకుంటుండగా ఒక్క సారిగా పిచ్చి కుక్క దాడి చేసింది. ఈ దాడిలో సందీప్ ముఖం, చేతులకు గాయా లయ్యాయి. ఆ పక్కనే ఉన్న మహిళ గట్టిగా కేలు వేయగా ఆమెపై దాడి చేసింది. ఆమెకు పంటి కాట్లు పడ్డాయి. వారిద్దరినీ హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి బంధువులు తీసుకెళ్లారు. వైద్యులు చికిత్సలు అందించారు. గ్రామస్థులు పిచ్చికుక్కను చంపేసినట్లు తెలిసింది.

జగన్ నియంత పాలనకు స్వస్తిచెప్పాలి

టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సవిత



గంగంపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న సవిత

గోరంట్ల, ఏప్రిల్ 4: అసెంబ్లీల్లో తిరుగులేని ఆధిక్యత ఇచ్చిన ప్రజలకు జగన్ దూరంగా ఉంటూ నియంతన పాలన సాగిస్తున్నారని టీడీపీ కూటమి పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత విమర్శించారు. సమస్యలపై ప్రశ్నిస్తే వారిపై దౌర్జన్యాలు, పోలీసులు కేసులు పెట్టిస్తున్నారని, అటువంటి వైసీపీని ఎన్నికల్లో భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. ఆమె గురువారం గోరంట్ల మండలంలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. గంగంపల్లి పంచాయతీ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ముందుగా గోపీదేవరపల్లి ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటికెళ్లి టీడీపీ అధికారంలోకి వచ్చే అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. ఆదర్శ విద్యాసంస్థల అధినేత పెద్దరాసు సుబ్రహ్మణ్యం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వనరులను దోచుకుంటున్నవారికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ సోముశేఖర్, కొత్తపల్లి నరసింహప్ప, అశ్వత్థరెడ్డి, సుధాకర్‌రెడ్డి, నిమ్మల చంద్రశేఖర్, నిమ్మల శ్రీధర్, వృషభా నీలకంఠారెడ్డి, సుబ్రహణ్యం, జనసేన సురేష్, సంతోష్, వెంకటేష్, స్థానిక నాయకులు టైలర్ రుద్ర, రామస్వామి, సక్రెనాయక్, రవీంద్రారెడ్డి నాగేంద్ర, రాజా, వెంకటశివ, మోహన్, రమేష్, సూరి హరిదత్తు, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి పది కుటుంబాలు

పెనుకొండ టౌన్ : పరిగి మండం జంగాలపల్లికి చెందిన పది కుటుంబాలు గురువారం టీడీపీలోకి చేరాయి. పార్టీ స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి సవిత కండువాలు పార్టీలోకి ఆహ్వానించారు. వారిలో యానిమే టర్ రమేష్, సన్నాయప్ప, రంగస్వామి, బాబు, గంగప్ప, శివన్న, జయప్ప, జూలప్ప, సుధాకర్, వెంకటరెడ్డి, తదితరులు చేరారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమాల పేరుతో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మరోఐదేళ్లు వైసీపీ వస్తే రాష్ట్రం సర్వనాశనం కావడం ఖాయమన్నారు.

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: కలెక్టర్ అరుణ్‌బాబు



శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

పెనుకొండ, ఏప్రిల్ 4 : రాబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిష్పక్షపాతంగా జరగాలని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎన్నికల సిబ్బందికి సూచించారు. ఎన్నికల విధుల్లో ఎవరికీ ఎలాంటి మినహాయింపు ఉండదని విధినిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పెనుకొండ జూనియర్ కళాశాల విన్సెంట్‌ఫెర్రర్ ఆడిటోరియంలో గురువారం పెనుకొండ నియోజకవర్గం ఎన్నికల పీఓలు, ఏపీఓలకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ... ఎన్నికల ప్రక్రియ లో పీఓ, ఏపీఓల పాత్ర కీలకమన్నారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల విధులకు ఎలాంటి మినహాయింపు ఉండదన్నారు. మే 13న హిందూపురం పార్లమెంట్, ఆరు శాసనసభ స్థానాలకు జరుగనున్న ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న పీఓ, ఏపీఓలు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి సందేహాలున్నా వాటిని శిక్షణా తరగతుల్లో మాస్టర్ ట్రైనీల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. అనంతరం పోలింగ్ నిర్వహణకు సంబంధించి అధికారులకు అవగాహన కల్పిస్తూ పలు అంశాలపై సూచనలు అందించారు. అనంతరం పీఓలు, ఏపీఓలకు ఈవీఎం బాక్సులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పెనుకొండ రిటర్నింగ్ అధికారి సబ్ కలెక్టర్ అపూర్వభరత్, మునిసిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, నియోజకవర్గానికి చెందిన తహసీల్దార్‌లు, పీఓలు, ఏపీఓలు, మాస్టర్ ట్రైనీలు పాల్గొన్నారు.

ఆర్వో ఆధ్వర్యంలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ

మడకశిర టౌన్, ఏప్రిల్ 4 : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గురువారం మడకశిర తహసీల్దార్ కార్యాలయం అవరణంలో ఎన్నికల్లో పాల్గొనే పీఓ, ఏపీఓలకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఆర్‌ఓ గౌరిశంకర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఎన్నికల నియమావళిని తెలియజేస్తూ పోలింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఎన్నికల్లో పోలింగ్ జరిగే సమయంలో ఈవీఎంలను ఏవిధంగా ఉపయోగించాలి, ఓటర్లకు అనుమానం కలిగితే వాటిపై నివృత్తి చేయాలంటే ముందుగా ఏఈఓలు, ఏపీఓలు అవగాహన కలిగి ఉండాలన్నారు. సిబ్బంది పోలింగ్ రోజుకు ముందురోజే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. పోలింగ్ బూత్ నిర్మాణం ఈవీఎం. ఈవీ ప్యాడ్‌లతో మాదిరి పోలింగ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సిబ్బంది సహకరించాలని కోరారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడి దుర్మరణం

నల్లచెరువు, ఏప్రిల్ 4: మండలంలోని సున్నపుపల్లివాండ్లపల్లి వద్ద గురువారం గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వృద్ధుడు మృతి చెందారు. ఎస్‌ఐ కెఎం. లింగన్న తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. తనకల్లు మండలం రాకుంటపల్లికి చెందిన వెంకటరమణ(60) గొర్రెలు వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవారు. ఈ క్రమంలో గురువారం వ్యాపార నిమిత్తం సమీపంలోని పలు గ్రామాల్లో స్కూటీలో తిరిగి ఇంటికి ప్రయాణమయ్యాడు. సున్నపుపల్లివాండ్లపల్లి వద్ద కు రాగానే గుర్తు తెలియని వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టి వెళ్లిపోయింది. దీంతో అతను అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

నామినేషన్లు దాఖలు చేసిన కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు



నామినేషన్ దాఖలు చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి చంద్రప్ప



నామినేషన్ దాఖలు చేస్తున్న బీజేపీ అభ్యర్థి గోవింద్‌కారజోళ

పావగడ, ఏప్రిల్ 4: చిత్రదుర్గం పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి కాంగ్రెస్ అభ్యర్థిగా చంద్రప్ప, బీజేపీ అభ్యర్థిగా గోవింద్‌కారజోళ చివరిరోజైన బుధవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. చిత్రదుర్గంలో వేలాది మంది కార్యకర్తలు, అభిమానుల నడుమ నామినేషన్ వేశారు. మధ్యాహ్నం 3 గంటలకు కాంగ్రెస్ అభ్యర్థి చంద్రప్ప, శిరా ఎమ్మెల్యే జయచంద్ర, పావగడ ఎమ్మెల్యే వెంకటేష్, మాజీ మంత్రి ఆంజనేయులు, హిరియూరు మాజీ ఎమ్మెల్యే పూర్ణిమ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సుధాకర్ తదితరులతో కలిసి తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి టీ వెంకటేష్‌కు అందజేశారు. బీజేపీ అభ్యర్థి గోవింద్‌కారజోళ 20 వాహనాల్లో తరలివెళ్లి నామినేషన్ దాఖలు చేశారు.

జేడీఎస్, బీజేపీలో అసమ్మతి సెగ

పావగడ: ఈనెల 26న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, జేడీఎస్ పొత్తుతో పార్లమెంటు అభ్యర్థిగా గోవింద్‌కారజోళ నామినేషన్ దాఖలు చేయడానికి చిత్రదుర్గం వచ్చిన సందర్భంగా నాయకులు, కార్యకర్తల మధ్య అసమ్మతి బయటపడింది. జిల్లా ఇన్‌ఛార్జిగా మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్పను నియమించడంతో పావగడ నుండి 50 బస్సులు తరలివెళ్లడానికి అవకాశం కల్పించినా కేవలం 10 బస్సులలో మాత్రమే తరలివెళ్లారు. కార్లలో బయలు దేరడానికి వారికి కనీసం డీజల్, కార్యకర్తలకు భోజన సౌకర్యం కల్పించడంలో తిమ్మరాయప్పపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు.

సూపర్ సిక్స్ పథకాలతో అన్నివర్గాలకు లబ్ధి

ఇంటింటి ప్రచారంలో టీడీపీ నాయకులు



మొరంపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

చిలమత్తూరు, ఏప్రిల్ 4: ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ అధినేత ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. టీడీపీ హిందూపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మండల కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని మొరంపల్లిలో ఇంటింటి ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి బేకరీ గంగాధర్, నాయకులు శ్రీదేవి, కౌన్సిలర్ మంగేష్, మరేష్, వినోద్, మాజీ ఎంపీటీసీ సూర్యనారాయణ, మీసేవ సూరి, పందిపర్తి గంగాధర్, నారాయణప్ప, లక్ష్మన్న, వెంకటేశులు, హోటల్ చంద్ర, ఉరుము నంజుండ, నరేష్, సోము, రాజేంద్రప్రసాద్ తదితరలు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి వస్తే అమలుచేసే సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు.



పూలకుంటలో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

హిందూపురం అర్బన్, ఏప్రిల్ 4: టీడీపీ అధికారంలోకి వస్తే అర్హులైన పేదలకు రూ. 4 వేలు పింఛన్ అందిస్తామని టీడీపీ నాయకులు తెలియజేస్తున్నారు. మండల పరిధిలోని పూలకుంటలో గురువారం మండల కన్వీనర్ అశ్వత్థరెడ్డి, పూలకుంట సర్పంచ్ మంజునాథ్ తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. జగన్ పాలనలో రాష్ట్రం రావణ కాష్టంగా మారిందని, నిత్యావసర వస్తువులు ఆకాశాన్నంటాయన్నారు. టీడీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ శ్రీని వాసరావు, రాష్ట్ర నాయకుడు బేవనహళ్లి ఆనంద్, మాజీ జడ్పీటీసీ ఆది నారాయణ, సీనియర్ నాయకులు నాగరాజు, హెచ్‌ఎన్ రాము, మంగేష్, రామకృష్ణారెడ్డి, హనుమంతు, చెక్కీరప్ప, నంజుండప్ప, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన జేసీ



సచివాలయంలో సౌకర్యాలు పరిశీలిస్తున్న జేసీ అభిషేక్‌కుమార్

హిందూపురం అర్బన్, ఏప్రిల్ 4: పట్టణంలోని 157వ పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన 8,9 వార్డుల పోలింగ్ బూత్‌లను గురువారం జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ పరిశీలించారు. మార్కెట్ కోసం నిర్మించిన గదుల్లో సచివాలయాలు నిర్వహిస్తున్నారు. అయితే సాధారణ ఎన్నికల నిర్వహణ కోస ఆ సచివాలయాలను తాత్కాలికంగా వేరే గదుల్లోకి మార్చి అక్కడ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఓటర్లకు, ఎలక్షన్ డ్యూటీలకు వచ్చే అధికారులకు అక్కడి వసతులపై పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 4: మండలంలోని కొండకమర్ల దిగువ దళితకాలనీకి చెందిన నల్లగంగోళ్ల చిన్నక్క (61) రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఎస్‌ఐ వంశీ కృష్ణ తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. చిన్నక్క దినసరి కూలీగా జీవనం సాగిస్తున్నారు. అందులో భాగంగా గురువారం కొండకమర్ల సమీపంలో వేరుశనగ కట్టెని మిషన్‌లో ఆడించడానికి వెళ్లింది. పని అనంతరం యంత్రాన్ని తీసుకెళ్తున్న ట్రాక్టర్‌లో ఇంటికి తిరుగు ప్రయాణం కొద్ది దూరం రాగానే చిన్నక్క పట్టు తప్పి ట్రాక్టర్‌నుంచి కిందికి పడింది. ఆమె తలపై ట్రాక్టర్ టూరు వెళ్లడంతో అక్కడిక్కడే మృతిచెందిందని ఎస్‌ఐ తెలిపారు. బంధువుల ఫిర్యాదుమేరకు సంఘటనాస్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మృతురాలికి ఒక కుమార్తై సంతానం .

సైబీరియన్ అతిథుల ఉనికికి ఎసరు



వీరాపురంలో చెట్లపై ఆవాసామున్న సైబీరియన్ వలస పక్షులు

- ఒకొక్కటిగా నేలకొరుగుతున్న పచ్చని చెట్లు
- రెండు నెలల్లోనే వందకు పైగా నరికివేత
- వలస పక్షులకు తీరని కష్టాలు

చిలమత్తూరు, ఏప్రిల్ 4: వేల కిలోమీటర్ల దూరం నుంచి ప్రయాణం చేస్తూ కుగ్రామమైన వీరాపురానికి ప్రతి ఏటా వచ్చే సైబీరియన్ వలస పక్షుల ఉనికికి ఎసరు పెడుతున్నారు. అవి వీరాపురం పరిసర ప్రాంతాలకు రాకుండా చేయడానికి కొందరు పరోక్షంగా పన్నాగాలు పడుతున్నారు. వాటి నివాసాలుగా ఉన్న పచ్చని చెట్లను నిర్దాక్షిణంగా నరికేస్తున్నారు. దీంతో ఒకప్పుడు పచ్చనిచెట్లకు నిలయమైన వీరాపురం ఇప్పుడు ఎడారిలా మారుతోంది. గ్రామానికి చుట్టుపక్కల, రైతుల పొలాల్లో, అటవీ ప్రాంతంలో ఉన్న మహా వృక్షాలను నామమాత్ర అనుమతులు తీసుకొని కూకటి వెళ్లతో పెకలిస్తున్నారు.

వందల చెట్ల నరికివేత

కేవలం రెండు, మూడు నెలల కాలంలో వందలాది మహా వృక్షాలను నరికేశారంటే వీరాపురం గ్రామ పరిశరాల్లో పచ్చదనం ఏకంగా నాశనమవుతోందో అర్థమవుతోంది. కొందరు రైతులు ఆర్థిక అవసరాలకు తమ పొలంలో ముప్పై నలభై ఏళ్లుగా ఉన్న పెద్ద పెద్ద చెట్లను వ్యాపారులకు అమ్ముతున్నారు. కొందరు ఇంటి సామాగ్రి తయారు చేయిస్తున్నారు. ఇంత జరుగుతున్నా పచ్చని చెట్లను రక్షించాల్సిన అటవీ శాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండటంపై విమర్శలున్నాయి. చెట్ల సంఖ్య రోజురోజుకు తగ్గుతుండటంతో నివాసాల ఏర్పాటు పక్షులకు కష్టంగా మారుతోంది. వందల సంవత్సరాలుగా సైబీరియన్ నుంచి వచ్చి వీరాపురం గ్రామంలో విడిది చేయడం ఈ పక్షులకు అలవాటుగా మారింది. ప్రస్తుతం వీరాపురంలో పచ్చనిచెట్ల కొరత తీవ్రంగా ఉండటంతో అవి వెంకటాపురం తదితర సమీప గ్రామాలకు మకాం మార్చాయి. అక్కడ కూడా చెట్లను నరికివేస్తే తుదకు సైబీరియన్ పక్షులు వలస వచ్చి మృత్యువాత పడటం తప్పదని పర్యావరణ వేత్తలు అంటున్నారు. అలాగే గతంలో గ్రామంలో మర్రి, రాగి, చింత వంటి మహా వృక్షాలు ఉండేవి. వాటిపై ఏళ్ల తరబడి పక్షులు ఆవాసాలు ఏర్పాటుచేసుకున్నాయి. చెట్లపై పక్షులు విసర్జించే రెట్ట కారణంగా పచ్చనిచెట్లు ఎండిపోతూ వచ్చాయి. ఇప్పుడు గ్రామంలో పక్షులకు అవసరమైనన్ని చెట్లు అందుబాటులో లేకుండా పోయాయి. దీంతో పక్షులు పక్క గ్రామమైన వెంకటాపురానికి మకాం మార్చాయి.

పక్షుల కోసం చెట్ల పెంపకం శూన్యం

పక్షుల విడిది కోసం వీరాపురం గ్రామ పరిశరాల్లో ప్రతి ఏడాది పచ్చనిచెట్ల సంఖ్యను పెంచాల్సిన అటవీశాఖ అధికారులు ఆ దిశగా అడుగులు వేయలేదు. దీంతో పాతతరం వృక్షాలు నేలకూలగా, కొత్త చెట్ల వృద్ధి జరగలేదు. దాని కారణంగా పక్షులు ఒక ఊరు నుంచి మరో ఊరికి తమ విడిదిని మార్చేస్తున్నాయి. ఇదే జరిగితే భవిష్యత్తులో వలస పక్షులకు కేంద్రమైన వీరాపురం పర్యాటక పటం నుంచి తప్పుకోవాల్సి వస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు.

ఎండిన చెరువులతో ఆహారపు కొరత

ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో చెరువులు, కుంటలు పూర్తిగా ఎండిపోయాయి. దాంతో వలస పక్షులకు ఆహారపు సమస్య ఏర్పడిది. ప్రధానంగా పక్షులను దృష్టిలో పెట్టుకొని తాత్కాలిక నీటి కుంటలను ఏర్పాటుచేసి వాటిలో చేప పిల్లలను పెంచాల్సిన అవసరం ఉంది. కానీ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. దాంతో పక్షులు విడిది కేంద్రాలకు దూరంగా ఉన్న ప్రాంతాలకు ఆహారం కోసం వెళ్లాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో పక్షులు చాలా ఇబ్బందులు పడుతున్నాయి.

పర్యాటకులకు తప్పని ఇబ్బందులు

పక్షులను వీక్షించడానికి వచ్చే పర్యాటకులకు కనీస వసతులు కల్పించడంలేదు. ప్రధానంగా పక్షులు విడిది చేసే ఆర్ని కాలంలో ప్రత్యేక రవాణా సౌకర్యం లేదు. పర్యాటకుల కోసం ఆహారం, ఇతరత్రా వసతులు లేవు. పక్షులను వీక్షించడానికి టవర్లు ఏర్పాటుచేస్తామన్న ప్రభుత్వ ప్రకటనలు అమలుకాలేదు. దీంతో ఎత్తైన చెట్లలో ఉన్న పక్షులను చూడటానికి పర్యాటకులు తంటాలు పడాల్సి వస్తోంది.



ఇటీవల నరికివేసిన చెట్ల మొదళ్లు

పక్షి పిల్లలకు రక్షణ ఏర్పాట్లు లేవు

చెట్లపై ఆవాసాలు ఏర్పర్చుకున్న పక్షులు గాలి వానలకు తమ పిల్లలను కోల్పోతున్నాయి. చెట్లపై నుంచి కింద పడి కొన్ని గాయపడగా, కొన్ని చనిపోతున్నాయి. కింద పడిన పక్షి పిల్లలను గ్రామానికి చెందిన వేణుగోపాలరెడ్డి అనే యువకుడు సొంతంగా ఏర్పాటుచేసిన షెల్టర్‌లో ఉంచుతున్నాడు. వాటికి చికిత్స, ఆహారం అందిస్తున్నాడు. దీనిని దృష్టిలో పెట్టుకొని గాయాలపాలవుతున్న పక్షి పిల్లలకు వైద్యం, ఆహారం అందివ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది..

వీరాపురంలో చెట్ల నాశనం చేస్తున్నారు



పర్యాటక కేంద్రంగా ఉన్న వీరాపురంలో సైబీరియన్ పక్షులకు కొన్నాళ్లుగా ఇబ్బందులు తప్పడం లేదు. పక్షులకు ఆవాసాలుగా ఉన్న పచ్చని చెట్లను కొందరు స్వార్థపరులు అడ్డంగా నరికేస్తున్నారు. ఈ రెండు మూడు నెలల వ్యవధిలోనే సుమారు రెండు వందల వరకు చెట్లను నరికేశారు. అందుకు ఒకొక్కరు ఒక్కో కారణం చెప్తున్నారు. అయితే ఏది చెప్పినా చెట్లు నరకడం వలన సైబీరియన్ పక్షులకు తీరని కష్టాలు తప్పడం లేదు. వీరాపురం పరిసరాలను 2011లో ప్రభుత్వం బయోలాజికల్ హెరిటేజ్ సైట్‌గా గుర్తించింది. దానిని కాపాడే దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. ఇప్పటికైనా చెట్లను రక్షించి, వాటిని నరికేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

- అనిల్‌కుమార్, గ్రీన్ ఆర్మీ వ్యవస్థాపకులు, అనంతపురం

వలస పక్షులను రాకుండా చేయడానికే...



వలస పక్షులను వీరాపురానికి రాకుండా కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగమే పచ్చని చెట్లను ఇష్టానుసారంగా నరికేస్తున్నారు. కొందరు కలప వ్యాపారులు పక్షులకు అవాసాలుగా ఉన్న మహా వృక్షాలను నరికేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీని వలన పర్యావరణం దెబ్బతిని పక్షుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ఈ మధ్య కాలంలో వందల చెట్లు నేలమట్టమైనా సంబంధిత అటవీశాఖ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరం. నరికిన చెట్లకు నామకేవాస్తు చలానాలు విధించి చేతులు దులుపుకుంటున్నారు. పచ్చని చెట్లను నరికేస్తుండటంపై న్యాయ పోరాటం చేస్తాం.

- భాస్కరనాయుడు. ప్రముఖ పర్యావరణ వేత్త

అలుపెరుగని సేవ

స్థానిక నేత సవిత



- మన సవితమ్మ.. మన పెనుకొండ.. నినాదంతో ఎన్నికల ప్రచారం
- మైనార్టీలకు అండగా రంజాన్ తోఫా
- ఏటా ఉరుసు, గంధంలో అన్నదానం
- ఎస్ఆర్ఆర్ ట్రస్టుతో ఆపన్నులకు ఆర్థిక సాయం
- ఏడాది పూర్తి చేసుకున్న అన్న క్యాంటీన్
- గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ
- కరోనా కష్టకాలంలో నియోజకవర్గ ప్రజలకు చేయూత
- వాల్మీకి, కనకదాస, అంబేడ్కర్ విగ్రహాల ఏర్పాటుకు కృషి
- కార్యకర్తలకు అండగా సవిత
- కార్యకర్తల పిల్లల చదువుకు ఆర్థికసాయం
- తండ్రి అడుగుజాడల్లో రాజకీయ అరంగేట్రం
- నగర పంచాయతీ, సర్పంచ్ ఎన్నికల్లో నాయకులకు భరోసా, గట్టిపోటీ
- వేసవిలో ఉచిత మంచినీటి సరఫరా
- ఆర్థిక ఇబ్బందులు, అక్రమ కేసులు పెట్టినా మనోధైర్యం కోల్పోని సవిత
- ఐదు మండలాల్లో పెద్దఎత్తున టీడీపీలోకి..





గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్న సవిత

పెనుకొండ అనగానే శ్రీకృష్ణదేవరాయలు పరిపాలించిన రెండో రాజధాని అని చరిత్ర చెబుతుంది. ఆ చరిత్రను టీడీపీ అధినేత చంద్రబాబు తిరిగిరాసి ప్రపంచపటంలోనే గుర్తింపు వచ్చేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారు. ప్రస్తుతం పెనుకొండలో అలుపెరుగని సేవాకార్యక్రమాలు, రాజకీయాల్లో దూసుకుపోతూ ప్రజల మన్ననలు పొందుతున్న వ్యక్తి స్థానిక నేత సవిత. మన సవితమ్మ.. మన పెనుకొండ.. అనే నినాదంతో ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. తండ్రి అడుగుజాడల్లో రాజకీయ అరంగేట్రం చేసి నిత్యం ప్రజల్లో ఉండి తనదైన ముద్ర వేసుకున్న వ్యక్తి పెనుకొండ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత.

పెనుకొండ టౌన్

నాలుగేళ్లుగా మైనార్టీలకు రంజాన్ తోఫా



మైనార్టీలకు రంజాన్ తోఫా అందజేస్తున్న సవిత

టీడీపీ ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు ఏటా రంజాన్ తోఫా అందించేవారు. 2019లో వైసీపీ అధికారం చేపట్టడంతో మైనార్టీలకు రంజాన్ తోఫా నిలిపివేశారు. ఈ క్రమంలో నిరుపేద మైనార్టీలను దృష్టిలో ఉంచుకుని నాలుగు సంవత్సరాలపాటు నిత్యవసర సరుకులతో కూడిన రంజాన్‌తోఫాను అందించారు. ఈ యేడాది ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఇవ్వలేకపోయారు. ఏటా 2వేల కుటుంబాలకుపైగా నిత్యావసర సరుకుల తోఫా మైనార్టీలకు అందిస్తూ వచ్చారు.

ఏడాది పూర్తి చేసుకున్న అన్న క్యాంటీన్



ఏడాది పూర్తిచేసుకున్న అన్న క్యాంటీన్

కూల్చడమే పనిగా పెట్టుకున్న అధికార పార్టీ అన్న క్యాంటీన్‌ను మూయించింది. 2023లో అన్ని హంగులతో అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేశారు. ఏడాదిపాటు రోజుకు దాదాపు 400 మంది పెనుకొండలోని వివిధ చోట్ల పనులు చేసే కార్మికులు రూ.5కే భోజనం సద్వినియోగం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ రావడంతో అన్న క్యాంటీన్‌లో భోజనానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది.

తండ్రి అడుగుజాడల్లో...



ప్రచారంలో దూసుకెళ్తున్న సవిత

టీడీపీ ఆవిర్భావంలో పెనుకొండ నియోజకవర్గంలో మొట్టమొదటి టీడీపీ ఎమ్మెల్యే ఎస్.రామచంద్రారెడ్డి. 14 శాఖలకు మంత్రిగా పనిచేసి రాష్ట్రంలోనే గుర్తింపు ఉన్న నేతగా ఎదిగారు. అలాంటి ఆయన అడుగుజాడల్లో పెరిగి రాజకీయ అరంగేట్రం చేశారు ఆయన కుమార్తె సవిత. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం. కలుపుకుని వెళ్లే స్వభావం ఉన్న నేత సవిత. పెనుకొండ నియోజకవర్గాన్ని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేయాలన్నదే ఆమె కర్తవ్యం.



నగర పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సవిత

అక్రమ కేసులు పెట్టినా కార్యకర్తలకు అండగా..

నియోజకవర్గంలో ప్రజల మన్ననలు పొందుతున్న సవితను ఎలాగైనా ఆర్థిక ఇబ్బందులకు గురిచేయాలన్న క్రమంలో వైసీపీ అధికారంలోకి రాగానే అక్రమ కేసులు పెట్టారు. ఆర్థిక ఇబ్బందులకు గురిచేశారు. అంతేకాకుండా ఆమె అనుచరులను వేధించారు. వారికి ఆమె అండగా ఉండి అన్నీ తానై చూసుకున్నారు. అధికార పార్టీ బెదిరింపులకు జంకలేదు. ఎదురు తిరిగి పోరాడిన వ్యక్తి సవిత.

సర్పంచ్, నగర పంచాయతీ ఎన్నికల్లో గట్టి పోటీ

వైసీపీ అధికారంలోకి వచ్చాక నిర్వహించిన సర్పంచ్, నగర పంచాయతీ ఎన్నికల్లో విస్తృత ప్రచారం చేసి, అధికార పార్టీకి గట్టిపోటీ ఇచ్చారు. స్థానిక నాయకులకు ఆమె సహకారం అందించారు. ఊహించని రీతిలో అరకొర మెజార్టీతో వైసీపీ గెలుపొందినా టీడీపీ కార్యకర్తల్లో అప్పటి జోష్ ఇప్పటికీ తగ్గలేదు.

వైసీపీ వీడి టీడీపీలోకి వందల సంఖ్యలో..

టీడీపీ పెనుకొండ నియోజకవర్గ అభ్యర్థి సవిత ఆధ్వర్యంలో పెనుకొండ, సోమందేపల్లి, పరిగి, రొద్దం, గోరంట్ల మండలాల్లో వైసీపీ వీడి టీడీపీలోకి వందల సంఖ్యలో చేరుతున్నారు. ప్రచారానికి ఏ గ్రామానికి వెళ్లినా టీడీపీకి ఆదరణ ఏమాత్రం తగ్గలేదు. ప్రచారంలో సవితపై పూలవర్షం కురిపిస్తున్నారు. అంతే ఆప్యాయతతో ప్రజలు స్వాగతం పలుకుతున్నారు.



ఎన్నికల ప్రచారంలో సొంత బిడ్డలా ఆదరిస్తున్న ప్రజలు



బీడీ కార్మికులకు అండగా ఉంటానని హామీ ఇస్తున్న సవిత



లోకల్ సవిత ఆధ్వర్యంలో టీడీపీలోకి భారీగా చేరికలు

నియోజకవర్గ అభ్యర్థి సవిత హామీలు ఇవే..

- ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు ప్రాధాన్యత.
- టీడీపీ అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్య నిర్మూలిస్తా.
- మహిళల కోసం గార్మెంట్స్ పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తా.
- ప్రణాళిక రూపొందించి, నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరందిస్తా.
- అనువుగాని చెరువులకు ప్రత్యామ్నాయంగా పంపుల ద్వారా అందిస్తా.
- సాగు, తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తా.
- ఇతర జిల్లాలకు వెళ్లకుండా మెరుగైన విద్యాసంస్థలు ఈ ప్రాంతానికి తీసుకొస్తా.
- పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషిచేస్తా.
- వేసవిలో గడ్డి కేంద్రాలు ఏర్పాటు చేయిస్తా.
- గిట్టుబాటు ధర వచ్చేలా డెయిరీ ఏర్పాటు చేస్తా.
- మైనార్టీల వివాహాలకు షాదీఖానాలు నిర్మిస్తా.
- క్రీడాకారులను ప్రోత్సహిస్తూ మెరుగైన సౌకర్యాలతో మైదానాలు ఏర్పాటు చేయిస్తా.
- అర్హులైన వారికి నియోజకవర్గంలో ఆయా మండలాల్లో ఆరు నెలల్లో పక్కా ఇల్లు మంజూరు చేయిస్తా.
- పెనుకొండను కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తా.
- పర్యాటకంగా అభివృద్ధి చేస్తా.
- ప్రతి గ్రామానికి రోడ్లు వేయిస్తా.
- చర్చిల అభివృద్ధికి కృషి చేస్తా.



కరోనా సమయంలో కిట్లు సిద్ధం చేసిన సవిత



కార్యకర్త కుటుంబానికి అండగా..

విరివిగా అన్నదాన కార్యక్రమాలు

ఏటా ఘనంగా నిర్వహించే బాబయ్య ఉరుసు, గంధం వేడుకల్లో వేల మందికి అన్నదానం, పెనుకొండ, సోమందేపల్లి, రొద్దం మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్య పరీక్షలకు వచ్చే గర్భిణులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని నాలుగేళ్లు అందించారు. ఇవేకాక నియోజకవర్గ వ్యాప్తంగా ఏ పెద్ద కార్యక్రమం జరిగినా ఆమె అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

కరోనా కష్టకాలంలో..

కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో ఇంటికే పరిమితం కాకుండా తానున్నానంటూ నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించారు సవిత. కరోనా కిట్లు అందించి, వారి ప్రాణాలు కాపాడారు. ప్రజలకే కాకుండా ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి అందించారు. అంతటితో ఆగకుండా ఆర్థిక ఇబ్బందులు ఉన్న నియోజకవర్గంలోని 40 వేల మందికి నిత్యవసర సరుకులు, కాయగూరలు పంపిణీ చేశారు. ఐఏఎస్ అధికారులతో కరోనా సమయంలో ప్రశంసలు అందుకున్నారు.



కడప వరద బాధితులకు కిట్లు అందజేస్తున్న సవిత

ఎస్ఆర్ఆర్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు

ప్రజలకు సేవ చేయాలన్న తపనతో వారి వ్యాపారాల్లో వచ్చే ఆదాయంలో కొంత సొమ్ముతో ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా నీటి సమస్య ఉన్నచోట్ల ట్యాంకర్ల ద్వారా ఉచితంగా మంచి నీరు సరఫరా చేస్తున్నారు. ఏటా వినాయక చవితి సందర్భంగా కాలుష్య నివారణ కోసం వెయ్యి మట్టి వినాయకుల ప్రతిమల పంపిణీ, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఆర్థికసాయం, విద్యకోసం మరింత చేయూత, నిరుపేద విద్యార్థులకు చేయూత, మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ట్రస్టు ద్వారా క్రికెట్ పోటీలు ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహించేందుకు విజేతలకు రూ.50వేలు బహుమతి అందించారు.

విగ్రహాల ఏర్పాటుకు తనవంతు చేయూత

ఉమ్మడి అనంతపురం జిల్లావ్యాప్తంగా అంబేడ్కర్, వాల్మీకి, కనకదాస తదితరుల విగ్రహాల ఏర్పాటుకు సవిత తనవంతు కృషిచేసి, చేయూతనందించారు. వందకు పైగా విగ్రహాల ఏర్పాటుకు విరాళాలు అందించి సహకరించారు. ఆమె ఔదార్యానికి ప్రజలు విగ్రహాల ప్రారంభోత్సవంలో ఆమెను ఘనంగా సన్మానించి, అభినందించారు.



కనకదాస విగ్రహాన్ని అందిస్తున్న సవిత